Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 | సంచిక : 306 | పేజీలు 8 | వెల : 5 | మంగళవారం 08 ఏప్రిల్ 2025

ఉత్తేజిత దినపత్రిక
ఎడిటర్ : చంద్ర శేఖర్ యం
అక్షరాన్నే ఆయుధంగా మలుచుకున్న పత్రిక

16th ANNIVERSARY
వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

16వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉత్తేజిత దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

జన వాక్కులే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనులు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉత్తేజిత దినపత్రిక ఎడిటర్

తారీఫ్

| | |
|---|---|
| | బ్లాక్ & వైట్ పేజి |
| బ్యాక్ కవర్ పేజి మల్టీకలర్ : 50,000/- | బ్యాక్ పేజి : 20,000/- |
| ఇన్నర్ మల్టీకలర్ పేజి : 20,000/- | ఇన్నర్ పేజి : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజి : 70,000/- | ఫ్రంట్ పేజి : 30,000/- |

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉత్తేజిత తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.

ప్రకటనదారులకు విజ్ఞప్తి...



# రోడ్ల నిర్మాణానికి రూ.49 కోట్లు మంజూరు

## గిరిజన గ్రామాలను విస్మరించిన జగన్

## గత ఐదేళ్లలో కనీసం రోడ్లను కూడా వేయలేదు

## చంద్రబాబును కోరిన వెంటనే 49కోట్లు విడుదల

## అడవితల్లి బాట కార్యక్రమానికి పవన్ కళ్యాణ్ శ్రీకారం

విశాఖపట్టణం గత ప్రభుత్వం గిరిజన గ్రామాలను, గూడాను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని డిప్యూటి సిఎం పవన్ కళ్యాన్ మండిపడ్డారు. గిరిజన ఆవాసాలకు కనీస రోడ్డు సౌకర్యం కల్పించలేదన్నారు. డోలీ బాధలతో వారు ఎన్నో అవస్థలు పడ్డా పట్టించుకోలేదన్నారు. అడవి తల్లిని నమ్ముకుంటే మనకు బువ్వ పెడుతుంది.. నీడనిస్తుందని పవన్‌కల్యాణ్ అన్నారు. అలాంటి అడవిని నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు. అల్లూరి సీతారామరాజు జిల్లా డుంబ్రిగుడలో 'అడవితల్లి బాట' కార్యక్రమానికి పవన్ కళ్యాణ్ శ్రీకారం చుట్టారు. పలు ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణానికి పవన్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా డుంబ్రిగుడలో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. గిరిజన ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణానికి నిధులు కావాలని సీఎం చంద్రబాబును కోరితే 24 గంటల్లో రూ.49 కోట్లు మంజూరు చేశారని అందుకు చంద్రబాబుకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు చెబుతున్నానని అన్నారు. గిరిజన సమస్యలపై సిఎం తోణం స్పందించారని అన్నారు.. అడవి, ప్రకృతిపై నాకు అపారమైన ప్రేమ, గౌరవం ఉన్నాయి. అరకు అద్భుతమైన ప్రాంతం.. దీన్ని సద్వినియోగం చేసుకోవాలని, పర్యాటకంగా మరింత అభివృద్ధి చేయాలని అన్నారు. మన్యం ప్రాంతాల్లో సరైన



రహదారి సౌకర్యం లేక గిరిజనులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. గిరిజన ప్రజల జీవనశైలి మెరుగుపరచాల్సి ఉందని, ఈ ప్రాంతంలో రోడ్లు బాగుండాలని అన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో రోడ్లకు రూ.92 కోట్లే ఖర్చు చేసింది. కూటమి ప్రభుత్వం వచ్చాక ఏడాదిలోపే రూ.1,500 కోట్ల విలువైన పనులను మంజూరు చేశామని వివరించారు. టెండర్లు కూడా పిలిచామని, వారంరోజుల్లో పనులుప్రార ంభమవుతాయని అన్నారు. ఈ ప్రాంతంలో కూటమి పార్టీలకు ఓట్లు పడకపోయినా మీ బాగోగులు చూడటానికి

మిగతా 2లో



# వైభవంగా రామయ్య పట్టాభిషేకం

హైదరాబాద్: భద్రాచలంలో శ్రీరాముల వారి మహాపట్టాభిషేకం అంగరంగ వైభవంగా జరిగింది. మిథిలా కళ్యాణ మండపంలో సీతరామచంద్రుడికి అర్చకులు పట్టాభిషేకం నిర్వహించారు. ఆదివారం భద్రాచాలంలో శ్రీసీతారాముల కళ్యాణం అత్యంగ కన్నులపండుగా జరిగింది. ప్రతీఏటా స్వాముల వారి కళ్యాణం అనంతరం మహాపట్టాభిషేకాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ హాజరయ్యారు. శ్రీ రామ మహా పట్టాభిషేకంలో రాముల వారికి పట్టు వస్త్రాలను గవర్నర్ సమర్పించారు. పట్టాభిషేకంలో భాగంగా రాములవారికి పాదుకలను సమర్పించారు అర్చకులు. రాజదండం, రాజ ముద్రిక, రాజ ఖడ్గం, ఛత్రం, చామరలు, రామదాసు పచ్చల పతకాన్ని శ్రీరాముడికి అలంకరించారు. ఆపై ఆ రామయ్యకు కిరీటం ధరించారు. ఆ తరువాత వివిధ నదుల తీర్థాలతో సీతారమా చంద్రయ్య భగవనాడుకి అభిషేకం క్రతువును నిర్వహించారు అర్చకులు. మహా పట్టాభిషేక మహోత్సవానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఆ రామయ్య పట్టాభిషేకాన్ని వీక్షించి పునీతులయ్యారు. రాత్రికి రథోత్సవం నిర్వహించనున్నారు. ఈ మహోత్సవంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో పాటు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కూడా పాల్గొన్నారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామివారి బ్రహ్మోత్సవాల్లో శ్రీరామనవమి మహా పట్టాభిషేకం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఈ సంవత్సరం రాష్ట్రం, దేశం పాడి పంటలతో సుసంపన్నంగా

ఉండాలని కోదండ రాముడుని వేడుకున్నానని తెలిపారు. రాముల వారి కళ్యాణం పట్టాభిషేకం ఘనంగా నిర్వహించిన అధికారులకు, విచ్చేసిన భక్తులకు, మీడియా ప్రతినిధులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కాగా.. రాముల వారి పట్టాభిషేక మహోత్సవంలో పాల్గొనేందుకు సోమవారం ఉదయం సారపాకకు చేరుకున్న గవర్నర్‌కు హెలిప్యాడ్ వద్ద మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్వాగతం పలికారు. ఆపై మిథిలా కళ్యాణ మండపానికి చేరుకున్న గవర్నర్‌కు ఆలయ మర్యాదలతో అర్చకులు, మంత్రి తుమ్మల స్వాగతం పలికారు.

# అమరావతిలో మెగా హెల్త్ హబ్



**200 ఎకరాల్లో ఏర్పాటుకు యత్నం**

**ప్రతి నియోజకవర్గంలో వందపడకల ఆస్పత్రి**

**ప్రజల హెల్త్ వివరాలతో డిజిటల్ కార్డులు**

**జూన్ 15నకుప్పంలో ప్రారంభం**

**హెల్త్‌పై సిఎం చంద్రబాబు వివరణ**

అమరావతి: అమరావతిలో మెగా హెల్త్ హబ్ ఏర్పాటు చేయబోతున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు (ప్రకటించారు. రాజధాని అవసరాలతో పాటు,రాష్ట్ర వ్యాప్తంగా ఆస్పత్రలు నిర్మాణాలకు ప్రాధాన్యం ఇస్తామని అన్నారు. త్వరలోనే ఏపీ వ్యాప్తంగా ప్రజల డిజిటల్ హెల్త్ రికార్డులు రూపొందిస్తాం.. ప్రస్తుతం పైలట్‌గా డిజిటల్ హెల్త్ నర్వ్ సెంటర్ ను కుప్పంలో చేశాం.. త్వరలో చిత్తూరు జిల్లాలో చేయబోతున్నాం.. ఆ తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా డిజిటల్ హెల్త్ రికార్డ్స్ తయారు చేస్తాం.. త్వరలో పిల్లల హెల్త్ రికార్డు లను కూడా డిజిటల్ లాకర్ లో పెడతాం.. ఏపీలో అందరికీ ఐడీ కార్డులు జారీ చేస్తామని స్పష్టం చేశారు. సోమవారం మీడియాతో సీఎం మాట్లాడుతూ.. ఏపీలో వైద్యం, ఆరోగ్యంపై చంద్రబాబు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అలాగే ఏపీలో పెరిగిన వైద్య ఖర్చులు, వివిధ వ్యాధుల వివరాలు వెల్లడించారు. అమరావతిలో మెగా గ్లోబల్ మెడిసిటీ ప్రాజెక్ట్ ఏర్పాటు చేయాలని భావిస్తున్నామని.. మొత్తం 200 ఎకరాలు ఇందుకు అవసరం అవుతాయన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇది ఏర్పాటు చేస్తుందన్నారు. అమరావతిలోని హెల్త్ సిటీలో ఏర్పాటు చేస్తామన్నారు. అతి త్వరలో దీనిపైన నిర్ణయం తీసుకుంటామని ముఖ్యమంత్రి వెల్లడించారు. ప్రతి నియోజకవర్గంలో 100 పడకల ఆసుపత్రులు ఏర్పాటు చేయబోతున్నామని చెప్పారు. 19,264 కోట్లు- వైద్యారోగ్యశాఖలో ఖర్చు చేస్తున్నామని.. ఆశించిన ఫలితాలు మాత్రం రావడంలేదన్నారు. ఆసుపత్రుల్లో రూమ్ ఛార్జీలు ఎక్కువ అవుతున్నాయని.. అందుకే ఓ వినూత్నమైన ప్రయోగం చేస్తున్నామని చెప్పారు. అన్ని నియోజకవర్గాల్లో 100 - 300 పడకల ఆస్పత్రుల ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నామన్నారు. కోనసీమ, కాకినాడ, ఎన్టీఆర్ జిల్లాల్లో గుండె సంబంధిత ఇబ్బందులు ఎక్కువయ్యాయన్నారు. గుంటూరు, ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల్లో డయాబెటీ-స్ ఎక్కువగా ఉందన్నారు. ప్రకాశం, కర్నూలు అనంతపురంలో రెస్పిరేటరి సంబంధిత వ్యాధులు వ్యాప్తి జరుగుతోందని సీఎం అన్నారు. ఎస్సీడీ సర్వే 2.0 జరిగిందని.. ఇప్పుడు 3.0 జరుగుతోందన్నారు. ఐదేళ్లలో ఆసుపత్రులకు వచ్చిన డేటా ఆధారంగా ఏ జిల్లాల్లో ఏ వ్యాధి ఎక్కువ అనే లిస్ట్ సిద్ధం చేశామన్నారు. 8 లక్షల మంది బీపీ, షుగర్ బాధితులు చికిత్స తీసుకోవడం లేదన్నారు. షుగర్ వ్యాధి స్త్రీలు, పురుషులకు సమానంగా వస్తోందని తెలిపారు. ఆహారపు అలవాట్ల వల్లే షుగర్ ఎక్కువగా వస్తోందన్నారు. ఆడవాళ్లలో గుండె సబంధిత వ్యాధులు తక్కువ వస్తున్నాయని తెలిపారు. క్యాన్సర్ విషయంలో ఆడవాళ్లు ఎక్కువగా బాధపడుతున్నారన్నారు. బ్రెస్ట్ క్యాన్సర్‌తో ఎక్కువగా ఇబ్బంది పడుతున్నారన్నారు. లివర్ సంబంధిత వ్యాధులు మగవారికి ఎక్కువగా వస్తున్నాయని.. దీనికి కారణం లిక్కర్ అని అన్నారు. న్యూరలాజికల్ ఇష్యూలు మిడిల్ ఏజ్‌లో ఎక్కువ వస్తున్నాయని చెప్పారు. మగవారికి హైపర్ టెన్షన్ తక్కువ అని.. ఆడవాళ్లకు ఎక్కువన్నారు. మహిళలు ఎక్కువ స్ట్రెస్ తీసుకుంటు-న్నార అన్నారు. ఎక్కడ రైస్ ఎక్కువ తింటారో అక్కడ డయాబెటిక్ ఉందన్నారు. వెనుకబడిన జిల్లాల్లో డయాబెటిక్ తక్కువగా ఉందని తెలిపారు. ఏపీలో మన్యం జిల్లాలో వ్యాధులు తక్కువగా ఉన్నాయని.. మంచి వాతావరణం, సాంప్రదాయ ఆహారం అందుకు కారణమని చెప్పుకొచ్చారు. టాప్ టెన్ డిసీజెస్ కంట్రోల్‌కు ప్రపంచం ఏం చేస్తుందో చూశామన్నారు.

మిగతా 2లో

# ఆక్వా రైతులు ఆందోళన చెందొద్దు



**అమెఇకా సుంకాలతో కుంగిపోవద్దు**

**దేవీయంగా ఆక్వా వినియోగంపై విస్తృత ప్రచారం**

**ఉత్పత్తి దారులకు భరోసా ఇచ్చిన మంత్రి అచ్చన్న**

2లో..

# మంగళగిరి ప్రజా సమస్యల పరిష్కారానికి బాధ్యత తీసుకుంటాం

**మన ఇల్లు.. మన లోకేష్ కార్యక్రమం ప్రారంభించిన మంత్రి లోకేష్**

స్వచ్ఛందంగా సేవ చేసేందుకే కుటమి ప్రభుత్వం మీ ముందుకు వచ్చిందని, వెయ్యి కోట్ల రూపాయల ఆస్తిని ఒక రూపాయి అవినీతి లేకుండా ప్రజలకు ఇస్తున్నామని, మీకు ఏ సమస్య ఉన్న తమ ఇంటి తలుపు తట్టండి .. 24 గంటలు అందుబాటులో ఉంటానని మంత్రి లోకేష్ స్పష్టం



2లో..

# మరోమారు వాతలు పెట్టిన కేంద్రం



న్యూఢిల్లీ: పెట్రోల ధరలతో పాటు, గ్యాస్ ధరలు భగ్గుమన్నాయి. సార్వత్రిక ఎన్నికలు ముగిసాక మరోమారు కేంద్రం వాతలు పెట్టింది. ధరలతో మరోమారు సామాన్యులపై తీవ్ర ప్రభావం పడనుంది. ఇప్పటికే పెరిగిన ధరలతో కుదేలవుతున్న సగటు జీవిపై ధరలమోత పడనుంది. వంట గ్యాస్‌పై ఒక్కో సిలండర్‌పై రూ.50 పెంచింది. ఈ మేరకు పెట్రోలియం శాఖ మంత్రి హరిదీప్ సింగ్ పూరీ సోమవారం న్యూఢిల్లీలో వెల్లడించారు. ఈ పెంపు ధర ఉజ్వల్ యోజన పథకం ద్వారా సిలండర్ పొందుతున్న లబ్దిదారులకు సైతం వర్తిస్తుందని స్పష్టం చేశారు. దీంతో 14.2 కేజీ ఎల్పీజీ సిలండర్ ధర ప్రస్తుతం రూ. 803 ఉంటే.. ఇకపై దీని ధర రూ. 853 అవుతుందని తెలిపారు. అలాగే ఉజ్వల్ యోజన పథకం కింద అందుకొంటున్న సిలండర్ ధర రూ. 503 నుంచి రూ. 553కు పెరిగిందని వివరించారు. ఇక ప్రతి 15 రోజులకు లేదా ఒక నెలకు.. ఈ ధరలపై సమీక్షిస్తామన్నారు. 2024, ఆగస్ట్ నుంచి ఇప్పటి వరకు 14.2 కిలోల సిలిండర్ ధరలు పెంచలేదని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇక పెట్రోల్, డీజిల్ ధరలను సైతం కేంద్రం పెంచుతూ నిర్ణయం తీసుకుంది. లీటర్‌కు ఏకంగా రూ. 2 మేర పెంచింది. ఈ ధరలు సోమవారం అర్ధరాత్రి నుంచి అమల్లోకి వస్తాయని స్పష్టం చేసింది. అయితే పెరిగిన ఈ పెట్రోల్, డీజిల్ ధరలు.. వాహనదారులపై పడవని కేంద్రం స్పష్టంగా పేర్కొంది. ఆ యా ధరలు ఆయిల్ కంపెనీలపై పడుతోందని వివరించింది. కేంద్రం పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ జ్ సుంకాన్ని ఒక్కొక్కటి రూ. 2 చొప్పున పెంచుతున్నట్లు ప్రకటించింది. దీనికి సంబంధించి గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నిర్ణయం భారతదేశంలోని ప్రధాన చమురు మార్కెటింగ్ కంపెనీల షేర్ ధరలలో గణనీయమైన తగ్గుదలకు దారితీసింది. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ , భారత్ పెట్రోలియం కార్పొరేషన్ ,హిందుస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ , దేశవ్యాప్తంగా పెట్రోలియం ఉత్పత్తుల రిటైల్ మార్కెటింగ్, పంపిణీకి ప్రధాన భూమిక వహిస్తాయి. ఈ ప్రకటన తర్వాత, ఆయా ఆయిల్ కంపెనీల స్టాక్ ధరలు భారీగా తగ్గాయి. పెట్రోల్‌పై సుంకాన్ని లీటరుకు రూ. 13 కు పెంచుతామని, డీజిల్‌పై లీటరుకు రూ. 10 కు పెంచుతామని ప్రభుత్వం ప్రకటించింది. పెరుగుదల లాభదాయకతపై ప్రభావం చూపుతుందని పెట్టు-బడిదారులు భావిస్తున్నారు. ఎందుకంటే అధిక సుంకాలు సాధారణంగా వినియోగదారుల ఖర్చులను పెంచుతాయి. అదే సమయంలో డిమాండ్‌ను తగ్గించే అవకాశం ఉంది. ఈ చర్య స్టాక్ మార్కెట్‌లో మరింత అస్థిరతకు దారితీస్తుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా పెట్రోలియం రంగంలో ప్రత్యక్షంగా పాల్గొన్న కంపెనీలకు. సుంకం పెంపు అంటే వినియోగదారులకు అధిక ఖర్చులు, ఇది ఇంధన డిమాండ్ తగ్గడానికి దారితీస్తుంది. ఇది ఇఈర, ఐఈర మరియు ఒక్షఈ వంటి చమురు మార్కెటింగ్ కంపెనీల లాభదాయకతను ప్రభావితం చేస్తుంది. అందుకనే ఆయా కంపెనీల షేర్ ధరలు పడిపోయాయి.

## రోడ్ల నిర్మాణానికి రూ.49 కోట్లు మంజూరు



అందుకు చంద్రబాబుకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు చెబుతున్నానని అన్నారు. గిరిజన సమస్యలపై సిఎం తోణం స్పందించారని అన్నారు.. అడవి, ప్రకృతిపై నాకు అపారమైన ప్రేమ, గౌరవం ఉన్నాయి. అరకు అద్భుతమైన ప్రాంతం.. దీన్ని సద్వినియోగం చేసుకోవాలని, పర్యాటకంగా మరింత అభివృద్ధి చేయాలని అన్నారు. మన్యం ప్రాంతాల్లో సరైన రహదారి సౌకర్యం లేక గిరిజనులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. గిరిజన ప్రజల జీవనశైలి మెరుగుపరచాల్సి ఉందని, ఈ ప్రాంతంలో రోడ్లు బాగుండాలని అన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో రోడ్లకు రూ.92 కోట్లే ఖర్చు చేసింది. కూటమి ప్రభుత్వం వచ్చాక ఏడాదిలోపే రూ.1,500 కోట్ల విలువైన పనులను మంజూరు చేశామని వివరించారు. టెండర్లు కూడా పిలిచామని,వారంరోజుల్లో పనులు ప్రారంభమవుతాయని అన్నారు. ఈ ప్రాంతంలో కూటమి పార్టీలకు ఓట్లు పడకపోయినా మీ బాగోగులు చూడటానికి మేం ఉన్నాం. ప్రభుత్వాలు, పార్టీలు మారుతుంటాయి. ఏ పార్టీ అధికారంలో ఉన్నా అభివృద్ధి జరగాలని కోరుకుంటు న్నామని పవన్‌కల్యాణ్ అన్నారు. అంతకుముందు పెదపాడు గ్రామంలో గిరిజనులతో పవన్ కళ్యాణ్ సమావేశమయ్యారు. చాపురాయి ప్రాంతాన్ని దాటుకుంటూ గిరిశిఖర గ్రామానికి ఆయన వెళ్లారు. అక్కడి ప్రజలతో సుమారు గంటసేపు మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. స్థానిక సమస్యలను ఆరు నెలల్లో పరిష్కరిస్తామని వారికి భరోసా ఇచ్చారు. ఇకపోతే అడవి తల్లి బాట' పేరుతో గిరిజన గ్రామాల్లో పూర్తి స్థాయిలో రోడ్ల అభివృద్ధికి డిప్యుటీ సీఎం పవన్ కళ్యాణ్ చొరవతో అడుగులు పడనున్నాయి. ఈ నేపథ్యంలో గిరిజన గ్రామాల్లో రెండు రోజులపాటు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పర్యటించనున్నారు. అల్లూరు సీతారామరాజు జిల్లాలో రెండు రోజులపాటు డిప్యుటీ సీఎం పవన్ కళ్యాణ్ పర్యటించనున్నారు. సోమవారం ఉదయం విశాఖపట్నం విమానాశ్రయం నుంచి నేరుగా అల్లూరి సీతారామరాజు జిల్లా దుంబ్రిగూడ మండలం పెదపాడు గ్రామంలోని గిరిజన ఆవాసాలను సందర్శించారు. అడవి తల్లి బాట పేరిట చేపట్టే రోడ్ల నిర్మాణానికి పవన్ కళ్యాణ్ శంకుస్థాపన చేసారు. 8వ తేదీ ఉదయం అరకు మండలం, సుంకరమిట్టలో పర్యటించనున్నారు. అక్కడ నిర్మించిన ఉడెన్ బ్రిడ్జి ప్రారంభోత్సవంలో పాల్గొంటారు. తర్వాత అక్కడి నుంచి విశాఖపట్నం ఇందిరాగాంధీ జూలాజికల్ పార్కుకు పవన్ కళ్యాణ్ వెళ్లనున్నారు. అక్కడ ఎకో టూరిజంపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధి, ఎకో టూరిజంకు ఉన్న అవకాశాలపై చర్చించనున్నారు. గిరిజన గ్రామాల మధ్య అనుసంధాన రోడ్ల అభివృద్ధి, రాష్ట్రంలో ఎకో టూరిజం ప్రోత్సాహంపై పవన్ కళ్యాణ్ ప్రధాన దృష్టిసారించనున్నారు.

## మార్కెట్లో మండే మంటలు

**ముంబై:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు సోమవారం భారీ నష్టాల్లో ముగిశాయి. మండే మంటలతో భారీ నష్టాలను మూటగట్టుకున్నాయి. ఉదయం మిశ్రమంగా మొదలయిన సెన్సెక్స్, నిఫ్టీ స్వల్ప నష్టాల్లో ప్రారంభం కాగా, బ్యాంక్ నిఫ్టీ, బ్యాంకెక్స్, ఫిన్ నిఫ్టీ స్వల్ప లాభాలతో మొదలయ్యాయి. అయితే అమ్మకాల ఒత్తిడి నేపథ్యంలో నిమిషాల వ్యవధిలో మార్కెట్లు పతనం ప్రారంభమైంది. అదే కొనసాగి చివరికి భారీ స్థాయిలో ఇండెక్సులు కింద పడిపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లన్నీ నష్టాలు నమోదు చేయగా మదుపర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. మార్కెట్లు- ముగిసే వారాంతానికి సెన్సెక్స్ 930.67 పాయింట్లు-, నిఫ్టీ భారీగా 345.65 పాయింట్లు-, బ్యాంక్ నిఫ్టీ స్వల్పంగా 94.65 పాయింట్లు కోల్పోయాయి. అటు ఆసియా మార్కెట్లు కూడా నష్టాల్లో ముగిశాయి. జపాన్ నిక్కీ భారీగా 2.67 శాతం నష్టంతో ముగియగా, హాంకాంగ్ హాంగె సెంగ్ 1.55 శాతం నష్టంతో ముగిశాయి. ఈ క్రమంలోనే భారత స్టాక్ మార్కెట్లు సోమవారం భారీగా పతనమయ్యాయి. రికార్డు స్థాయిలో సెన్సెక్స్ 3వేల పాయింట్లు- పతనం కాగా.. నిఫ్టీ వెయ్యి పాయింట్లకుపైగా పతనమైంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతీకార సుంకాలతో పాటు అమెరికా స్టాక్ మార్కెట్లు రికార్డు స్థాయిలో పతనమయ్యాయి. మరో వైపు ఆసియా మార్కెట్లు సైతం భారీ నష్టాల్లో కొనసాగుతున్నాయి. హాంకాంగ్, చైనా మార్కెట్లు- దాదాపు 10శాతం పతనమ్యాయి. ఈ భయాలు దేశీయ మార్కెట్లపై తీవ్ర ప్రభావం చూపాయి. ఈ క్రమంలోనే సోమవారం ప్రారంభంలోనే సెన్సెక్స్ 3వేల పాయింట్లుకుపైగా పతనమైంది. నిఫ్టీ వెయ్యి పాయింట్లకుపైగా తగ్గింది.ఏప్రిల్ 4న బీఎస్ఈలో జాబితా అయిన అన్ని షేర్ల మొత్తం మార్కెట్ క్యాప్ రూ.4,03,34,886.46 కోట్లు- ఉండగా.. నేడు మార్కెట్లు ప్రారంభమైన కొద్దిసేపటికి రూ.3,83,95,173.56 కోట్లకు తగ్గింది. ప్రారంభంలోనే పెట్టుబడిదారుల మూలధనం రూ.19,39,712.9 కోట్ల సంపద ఆవిరైంది. సెన్సెక్స్‌లో భారతి ఎయిర్టెల్ మాత్రమే గ్రీన్ జోన్‌లో ఉంది. కానీ, కేవలం ఒకశాతం కంటే తక్కువగానే పెరిగింది. మరో వైపు ఇన్ఫోసిస్, టాటా మోటార్స్ భారీ నష్టాలను చవిచూశాయి. బీఎస్ఈలో 2289 షేర్లు ట్రేడవుతున్నాయి.

# ఆక్వా రైతులు ఆందోళన చెందొద్దు




**విజయవాడ:** ఆక్వారంగాన్ని ఆదుకోవడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర వ్యవసాయ, సహకారం, మార్కెటింగ్, పశుసంరక్షణ, డెయిరీ డెవలప్ మెంట్ మరియు ఫిషరీస్ శాఖామాత్యులు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఆక్వారంగంలో రైతులు, సీడ్, ఫీడ్ వ్యాపారులు, ఎక్స్ పోర్టర్స్ ఈ నాలుగు రంగాలు అతి కీలకమని అన్నారు. ఈ సంక్షోభ సమయంలో నాలుగు విభాగాలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. అమెరికా దిగుమతి సుంకాలను పెంచిన నేపథ్యంలో రైతులు, ఆక్వారంగ నిపుణులు, వ్యాపారవేత్తలు, మత్స్యశాఖ ఉన్నతాధికారులతో విజయవాడలోని ఓ ప్రైవేటు- హోటల్ లో సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిధులుగా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, డిప్యూటి స్పీకర్ రఘురామ కృష్ణంరాజులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ కేవలం విదేశీ ఎగుమతులపైనే ఆధారపడకుండా, స్వదేశీ వినియోగం పెంచేలా పౌల్ట్రీ్రో నెక్ తరహాలో ఆక్వా రంగంలోనూ రొయ్యి ఉత్పత్తుదారులతో ఓ కమిటీ- వేసేందుకు ఆలోచన చేస్తున్నామని మంత్రితెలిపారు. అమెరికా సుంకాల కారణంగా తీవ్ర భయాందోళనలు చెందుతున్న ఆక్వా రైతులు- ఎగుమతిదారులు ప్రస్తుత పరిణామాలకు ఆందోళన చెందాల్సిన పనిలేదని, ఇతరమార్గాల ద్వారా ఆక్వారంగం కోలుకునే విధంగా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమై పరిస్థితులను నిశితంగా సమీక్షిస్తుందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయడంతోపాటు-, ఎక్కువ మంది ఆధారపడిన ఈ రంగానికి అండగా నిలుస్తామన్నారు. రాష్ట్ర తలసరి ఆదాయంలో మత్స్య రంగం కీలకభూమిక పోషిస్తోందని... మన దేశం నుంచి అమెరికా వెళ్లే సముద్ర ఆహార ఎగుమతులపై 26 శాతం దిగుమతి సుంకం అమెరికా ప్రభుత్వం విధించడం కలవరపాటుకు గురిచేస్తోందని మంత్రి అన్నారు. ఆక్వా రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలిచేందుకు వీలుగా ఇప్పటికే విద్యుత్తు సబ్సిడీ ప్రకటించిందని, ఆక్వా రైతులకు యూనిట్ రూ.1.50 పైసలకే అందించనున్నట్లు తెలిపారు. అమెరికా విధించిన సుంకాల ఉపద్రవాన్ని అవకాశంగా మలచుకుని ఎవరికీ ఎలాంటి నష్టం లేకుండా పరస్పర సహకారంతో ముందుకు వెళ్తామని ఉపసభాపతి రఘురామకృష్ణంరాజు ఆశాభావం వ్యక్తం చేశారు. ఆరోగ్యానికి రొయ్యల వల్ల కలిగే మేలు గురించి విస్తృతంగా ప్రచారం చేయడంతోపాటు- ప్రతి ఒక్కరూ రొయ్యల వినియోగం పెంచేలా చేస్తే ఎగుమతులపై ఆధారపడాల్సిన అవసరం రాదన్నారు. రొయ్యలు తీసుకోవడం వల్ల గుడ్ కొలస్ట్రాల్ శరీరంలో చేరుతుం దని, తద్వారా ఆరోగ్యంకు మేలు జరుగుతుందన్నారు. ఆర్మీ మెనులో సైతం రొయ్యిని చేర్చే విషయమై కేంద్ర మంత్రిని కలిసి చర్చిస్తామన్నారు. వైరస్ వంటి ఇబ్బందులు మరింత పెరగకుండా రొయ్యలు కొనుగోలు జరిగేలా చూస్తామన్నారు. రాష్ట్రంలోని ఎగుమతిదారులు- ఇతర రాష్ట్రాల అసోయేషన్ ప్రతినిధులతో కలిసి కేంద్ర ప్రభుత్వంతో చర్చిస్తున్నామని తెలిపారు.ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు మాట్లాడుతూ రొయ్యల్లో ప్రోటీన్ ఎక్కువగా ఉంటుందని, ప్రోటీ-న్ ఫుడ్ ఆరోగ్యానికి మంచి చేస్తుందని,

ఈ విషయంపై వినియోగదారుల్లో అవగాహన కల్పిస్తే రొయ్య దేశీయ వినియోగం పెరుగుతందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆక్వా రంగంలో ఉపాధి అవకాశాలు ఎక్కువ అని ఈ రంగాన్ని ఆదుకుంటామన్నారు. ఎమ్మెల్యే వేగేశ్న నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ ప్రాసెసింగ్, ఎక్స్ ఫోర్ట్ వ్యాపారులు, హెచరీస్, ఫీడ్ వ్యాపారులు ఫండ్ ఏర్పాటు చేయడం వల్ల భవిష్యత్ బాగుందన్నారు. రొయ్యలు తినటం వలన కలిగే లాభాలు నిపుణులు, వైద్యుల అభిప్రాయాలను

సోషల్ మీడియాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. ఈ ఉపద్రవం నుంచి బయటపడే మార్గాలను ప్రభుత్వం కల్పించాలని పలువురు రైతులు కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆక్వా కల్చర్ డెవలప్ మెంట్ అథారిటీ- వైస్ ఛైర్మన్ ఆనం వెంకటరమణారెడ్డి, జీఎఫ్ఎస్టీ డైరక్టర్ సి. కుటుంబరావు, ఏపీఐఐసీ ఛైర్మన్ మంతెన రామారాజు, మత్స్యశాఖ కమిషనర్ రామశంకర్ నాయక్, ఆక్వా ఎగుమతిదారులు, ఉత్పత్తిదారులు, రైతులు తదితులు పాల్గొన్నారు.

# ఫేక్ వీడియోలతో దుష్ప్రచారం



హైదరాబాద్: కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై తెలంగాణ ప్రభుత్వం హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. కృత్రిమమేధ సాయంతో నకిలీ వీడియోలు సృష్టించి ప్రచారం చేశారని పిటిషన్‌లో పేర్కొంది. ప్రభుత్వం తరఫున సుప్రీంకోర్టు న్యాయవాది మేనక గురుస్వామి వాదనలు వినిపించారు. మొత్తం 400 ఎకరాలకు సంబంధించిన నకిలీ వీడియోలు, ఆడియో క్లిప్పింగ్స్ తయారు చేశారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. భూమిని చదును చేసే క్రమంలో బుల్డోజర్లను చూసి జింకలు, నెమళ్లు పారిపోతున్నట్లు నకిలీ వీడియోలు సృష్టించారని పిటిషన్‌లో పేర్కొంది. నకిలీ వీడియోలు సృష్టించిన వారిపై తగిన చర్యలు తీసుకునేలా ఆదేశించాలని ప్రభుత్వం న్యాయస్థానాన్ని కోరింది. పిటిషన్‌పై ఏప్రిల్ 24న వాదనలు వింటామని హైకోర్టు వెల్లడించింది. ఇదిలావుంటే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులపై నమోదు చేసిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పోలీసులను ఆదేశించారు. సోమవారం సచివాలయంలో హెచ్‌సీయూ టీచర్స్ అసోసియేషన్, సివిల్ సొసైటీ గ్రూప్స్‌తో, సబ్ కమిటీ సభ్యులైన మంత్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటితో చర్చించిన అనంతరం భట్టి ఈ నిర్ణయం తీసుకున్నారు. జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్న ఇద్దరు విద్యార్థులకు సంబంధించి కేసుల ఉపసంహరణకు వెంటనే చర్యలు చేపట్టాలని సూచించారు. ఎలాంటి న్యాయపరమైన సమస్యలు ఉత్పన్నం కాకుండా పోలీస్ అధికారులకు తగు సూచనలు చేయాల్సిందిగా న్యాయశాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. కొన్ని రోజులుగా కంచ గచ్చిబౌలి భూ వివాదంపై విమర్శలు చెలరేగుతున్న తరుణంలో తెలంగాణ సచివాలయంలో కీలక సమావేశం జరిగింది. మంత్రుల కమిటీతో ఉపాధ్యాయ సంఘం, పౌర సమాజ ప్రతినిధులు భేటీ అయ్యారు. మంత్రుల కమిటీలో మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు, మీనాక్షి నటరాజన్ , వంశీ చంద్ రెడ్డి ఉన్నారు. క్యాంపస్‌లో పోలీసుల ఉపసంహరణ, నిషేధాజ్ఞల తొలగింపు చేయాలని ఈ సందర్భంగా ప్రతినిధుల సంఘం డిమాండ్ చేశారు. నిరసనలకు సంబంధించి పెట్టిన కేసులు ఉపసంహరించాలని, కస్టడీలో ఉన్న విద్యార్థులను విడుదల చేయాలని పౌర సంఘాలు డిమాండ్ చేశాయి. 400 ఎకరాల్లో నష్టం అంచనా, జీవవైవిధ్య సర్వేకు అనుమతి కోరుతూ విజ్ఞప్తి చేశారు. అయితే, సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం భూమిలో పోలీసుల బందోబస్తు కొనసాగుతుందని ఈ సందర్భంగా ప్రతినిధులకు మంత్రుల బృందం తెలిపింది. క్యాంపస్ నుంచి పోలీస్‌లను వెనక్కు తీసుకునే ప్రక్రియపై యూనివర్సిటీతో సంప్రదింపులు జరుపుతామని చెప్పారు. విద్యార్థుల కేసుల విషయం సానుభూతితో సమీక్షిస్తామని మంత్రులు బృందం హామీ ఇచ్చారు. అయితే, కోర్టు ఆదేశాల కారణంగా సర్వేకు అనుమతి ఇవ్వలేమని తేల్చి చెప్పారు. పరిస్థితులు అనుకూలిస్తే క్యాంపస్ సందర్శనకు సిద్ధమని మంత్రుల కమిటీ- ప్రతినిధుల బృందానికి తెలియచేసింది. సచివాలయంలో సమావేశం అనంతరం ఈ మేరకు కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నారు. విద్యార్థులపై కేసుల ఉపసంహరణకు వెంటనే చర్యలు తీసుకోవాలని, దీంతో పాటు జ్యుడిషియల్ రిమాండ్‌లో ఉన్న ఇద్దరు విద్యార్థులపై కేసుల వాపసుకు ఆదేశాలిచ్చారు.

## సుప్రీంలో మిథున్ రెడ్డికి ఊరట

**న్యూఢిల్లీ:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డికి సుప్రీంకోర్టులో ఊరట దక్కింది.. మిథున్‌రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్ కేసులో ఏపీ పోలీసులకు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. ఈ పిటిషన్‌పై తదుపరి విచారణ వరకు మిథున్‌రెడ్డిని అరెస్ట్ చేయవద్దని ఆదేశాలు ఇచ్చింది.. మధ్యంతర రక్షణ కల్పిస్తూ సుప్రీంకోర్టు ఉత్తర్వులు ఇచ్చింది.. మిథున్ రెడ్డి తరఫున వాదనలు వినిపించారు సీనియర్ న్యాయవాది అభిషేక్ సింగ్వి.. ఈ పిటిషన్‌పై జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ ఆర్. మహదేవన్ ధర్మాసనం విచారణ జరిపింది.. కాగా, మద్యం అమ్మకాలపై సీఐడీ కేసులో ముందస్తు బెయిల్ కోరుతూ సుప్రీంకోర్టులో ఎంపీ మిథున్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు.. ఏపీ హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టులో సవాలు చేశారు మిథున్ రెడ్డి.. కాగా, మద్యం కొనుగోళ్ల వ్యవహారంలో ఆంధ్రప్రదేశ్ సీఐడీ నమోదు చేసిన కేసులో తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ గత నెలలో హైకోర్టును ఆశ్రయించారు మిథున్‌రెడ్డి.. ఆ పిటిషన్‌పై విచారణ సమయంలో సీఐడీ తరుపు న్యాయవాది మద్యం విధానంపై దర్యాప్తు తొలిదశలోనే ఉందని హైకోర్టుకు తెలియజేశారు.. ఎంపీ మిథున్‌రెడ్డిని నిందితుడిగా పేర్కొనలేదని చెప్పుకొచ్చారు.. దీంతో, ఎంపీ మిథున్‌రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్‌ను ఏపీ హైకోర్టు డిస్మిస్ చేసింది.. మరోవైపు.. మరుసటి రోజునే ఏపీ సీఐడీ బృందాలు ఢిల్లీకి చేరుకున్నాయనే ప్రచారం జరిగిన తరుణంలో.. ఎంపీ మిథున్‌రెడ్డి సుప్రీంకోర్టులో ముందుస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేయడం.. ఆ పిటిషన్‌పై ఈ రోజు విచారణ జరగడంతో పాటు.. తదుపరి విచారణ వరకు మిథున్‌రెడ్డిని అరెస్ట్ చేయవద్దని ఆదేశాలు ఇచ్చింది సుప్రీంకోర్టు..

## కంచ గచ్చిబౌలి భూ వివాదంపై 24కు విచారణ వాయిదా

**హైదరాబాద్**: హెచ్‌సీయూ భూ వివాదంపై సోమవారం హైకోర్టులో ఈనెల 24వ తేదీకి వాయిదా వేసింది. ఈ అంశం సుప్రీంకోర్టు పరిధిలో ఉందని డివిజన్ బెంచ్ పేర్కొంది. ఈ కేసులో కౌంటర్, రిపోర్ట్ ఈనెల 24లోగా సమర్పించాలని న్యాయస్థానం ఆదేశించింది. హెచ్‌సీయూ భూముల వివాదంపై సుప్రీం కోర్టు, హైకోర్టులో విచారణ జరుగుతోంది. ఈ క్రమంలో హైకోర్టులో హెచ్‌సీయూ భూములపై విచారణ జరుగగా.. పలు అంశాలను కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. సుప్రీం కోర్టులో కేసు విచారణ దశలో ఉన్నందున ఈనెల 24కు వాయిదా వేస్తూ తెలంగాణ హైకోర్టు నిర్ణయం తీసుకుంది. 24 లోపు రాష్ట్ర ప్రభుత్వం, పోలీసులు కౌంటర్ దాఖలు చేయాలని న్యాయస్థానం ఆదేశించారు. అలాగే స్టేటస్ రిపోర్టు ఫైల్ చేసేలా ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం తరపున న్యాయవాది తన వాదనలు వినిపించారు. దీంతో ఫేక్ వీడియో, ఫారెస్ట్ తగులబెట్టిన వీడియోలపై ఇప్పటికే గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేశారు. వాటికి సంబంధించి ఇన్వెస్టిగేషన్ రిపోర్టుపై పోలీసులే కౌంటర్ దాఖలు చేస్తారని ప్రభుత్వం తరపు న్యాయవాది కోర్టు తెలిపడంతో తదుపరి విచారణ 24కు వాయిదా వేసింది హైకోర్టు. మరోవైపు కంచ గచ్చిబౌలి భూములపై ఏఐని ఉపయోగించి కొన్ని సోషల్ మీడియాలో సర్క్యులేట్ చేయడంపై గచ్చిబౌలి పోలీసులు కేసులు నమోదు చేశారు.

## మంగళగిరి ప్రజా సమస్యల పరిష్కారానికి బాధ్యత తీసుకుంటాం



అమరావతి: మంగళగిరి ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా పరిష్కరించే బాధ్యత తీసుకుంటానని మంత్రి లోకేష్‌కుమార్ అన్నారు. నారా లోకేష్ సోమవారం మంగళగిరి నియోజకవర్గంలో మూడో రోజు 'మన ఇల్లు... మన లోకేష్' కార్యక్రమాన్ని ప్రారంభించారు. మంగళగిరి నియోజకవర్గానికి చెందిన కొలనుకొండ, ఉండవల్లి, ఇప్పటం గ్రామాలతో పాటు మంగళగిరి పద్మశాలి బజారుకు చెందిన మొత్తం 624 లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను మంత్రి నారా లోకేష్ అందజేస్తున్నారు. ఈ సంధ్భంగా మంత్రి మాట్లాడుతూ.. కుప్పం కంటే ఒక్క ఓటైనా ఎక్కువ వస్తుందని చంద్రబాబుతో చేసిన ఛాలెంజ్ నిలబెట్టుకున్నానని అన్నారు. మంగళగిరి చేనేత సోదరులకు హ్యాండ్లూమ్ క్లస్టర్, స్వర్ణకారుల కోసం జేమ్స్ అండ్ జ్యువలరీ పార్క్ వస్తుందని, సులభంగా అయ్యే పట్టాలు ఈ ఏడాది ఇచ్చేస్తానని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు. పడుతుందని, అటవీ, ట్యాంక్ బండ్ ప్రాంతాల్లో ఇళ్ల పట్టాలు ఇవ్వడం చాలా కష్ట సాధ్యమని, అయినా మూడు సంవత్సరాల్లోపు ఇస్తామని , మొత్తం 7వేల మంది దరఖాస్తు చేసుకుంటే.. అందులో 4,000 మంది ఒక మంగళగిరి నియోజకవర్గంలో ఉన్నారన్నారు. ఈ పట్టాన్ని రిజిస్టర్ చేసుకునే అవకాశం కూడా ఉందని రెండెళ్ల తర్వాత అమ్ముకునే హక్కు ఎన్డీయే ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. మంగళగిరి నియోజవర్గాన్ని అభివృద్ధిలోకి తీసుకువెళతానని, ప్రజలు తనప ఉంచిన బాధ్యతను కచ్చితంగా నెరవేరుస్తాన్నారు. స్వచ్ఛందంగా సేవ చేసేందుకే కుటమి ప్రభుత్వం మీ ముందుకు వచ్చిందని, వెయ్యి కోట్ల రూపాయల ఆస్తిని ఒక రూపాయి అవినీతి లేకుండా ప్రజలకు ఇస్తున్నామని, మీకు ఏ సమస్య ఉన్న తమ ఇంటి తలుపు తట్టండి .. 24 గంటలు అందుబాటులో ఉంటానని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు. కాగా బహిరంగ మార్కెట్‌లో సుమారు రూ.1,000 కోట్ల విలువైన ఆస్తులపై పేదలకు శాశ్వత హక్కును కల్పిస్తూ నివేశన పట్టాలను పంపిణీ చేస్తున్నామని మంత్రి లోకేష్ అన్నారు. 'మన ఇల్లు- మన లోకేశ్' నినాదంతో పేదలకు పట్టాభిషేకం కార్యక్రమాన్ని మంగళగిరి డాన్ బోస్కో ఉన్నత పాఠశాల వద్ద మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలిరోజు షెడ్యూల్‌లో భాగంగా మొత్తం 546 మందికి నివేశన పట్టాలను లోకేశ్ తన స్వహస్తాలతో పంపిణీ చేశారు. వారందరికీ నూతన వస్త్రాలను అందజేసి లబ్ధిదారుల కుటుంబాలతో కలసి ఫొటోలను దిగారు. ప్రారంభ సభలో మంత్రి లోకేశ్ మాట్లాడుతూ... మంగళగిరిలో పోటీచేయాలని 2019లో తీసుకున్న నిర్ణయం, తదనంతర పరిణామాలు, 2024లో అత్యధిక మెజార్టీతో గెలుపొందడం వంటి విషయాలను భావోద్వేగంతో వివరించారు. మంగళగిరి ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తానని ప్రకటించారు. ఇచ్చిన మాట ప్రకారం తొలి విడతగా 3,000 మందికిపైగా పట్టాలను పంపిణీ చేస్తున్నా. దేవదాయ శాఖ, రైల్వే భూముల విషయంలో కొంత సమయం పట్టే అవకాశం వుంది. వాగు భూములు, అటవీ భూముల్లో నివశిస్తున్న వారికి పట్టాలను ఇప్పించడం చాలా కష్టమైన పని. అయినా నేను చేసి తీరుతా. అందుకు మూడేళ్లు పట్టవచ్చు. మొదటి విడత ఇస్తున్న పట్టాల విలువను బహిరంగ మార్కెట్‌తో పోల్చి చూస్తే రూ.1,000 కోట్ల వరకు వుంటుందని లోకేష్ చెప్పారు. 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి 13న శంకుస్థాపన చేస్తామన్నారు. భూగర్భ డ్రైనేజి, గ్యాస్, పైప్ లైన్లు... చివరకు భూగర్భ విద్యుత్ లైన్ల పనులు కూడా మంగళగిరిలో వచ్చే రెండు నెలల్లో ప్రారంభిస్తామని లోకేష్ వివరించారు.

Postal Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

## సంపాదకీయం

# రాజ్యాంగ పరిధిలో వక్ఫ్ చట్టం !

రాజ్యాంగ ప్రతిని చేతబట్టి..ఎన్నికల్లో ప్రచారంలో పాల్గొన్నప్రతిచోటా.. రాజ్యాంగానికి బిజెపి తూట్లు పొడుస్తోందంటూ వ్యాఖ్యానించిన కాంగ్రెస్ ఎంపి రాహుల్ గాంధీ....వక్ఫ్ చట్టంలో రాజ్యాంగ ఉల్లంఘనలపై మాత్రం ఎక్కడా మాట్లాడలేదు. సరికాదా ఇది రాజ్యాంగ వ్యతిరక చర్య అంటూ వక్ఫ్ బిల్లుపై సోనియా పరివారం మాట్లారు. నిజంగా పాత వక్ఫ్ చట్టం ప్రకారం రాజ్యాంగ చర్యలు లేవు. వారు తీసుకున్న నిర్ణయా లను ప్రశ్నించలేం. అందుకే ఇంతకాలం ఇష్టారాజ్యంగా వక్ఫ్ రాజ్యాంగం నడిచింది. ముస్లింల అభివృద్ధిని విస్మరించారు. అందుకే దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో వక్ఫ్ చట్టానికి అనుకూలంగా ముస్లింలే ప్రదర్శనలు నిర్వహించారు. మోడీ చర్యలను సమర్థించారు. పార్లమెంటులో సైతం ఓవైసీ తప్ప పలువురు ముస్లిం ప్రజాప్రతినిధులు బిల్లును సమర్థించారు. ఈ క్రమంలో వివిధ దేశాల్లో ఉన్న చట్టాలను పరిశీలించి, వక్ఫ్ చట్టంలో మార్పులను, అదికూడా రాజ్యాంగానికి లోబడి తీసుకుని రావడం ఆహ్వానించదగ్గ విషయం. దీనిని దేశం యావత్తూ ఆమోదించినా, ముస్లిం పెద్దలు అంగీకరించినా,ఓటు బ్యాంక్ రాజకీయాలకు అలవాటు పడిన కాంగ్రెస్ స్కంధావారం మాత్రం తప్పుడపుతూనే ఉంది. చట్టసభలు చట్టాలను చేయవచ్చు, చేయక పోవచ్చు.. కాలానుగుణంగా అవసరాల బట్టి చట్టాలను సవరించవచ్చు. అయితే ఆ పని చేసేటప్పుడు చట్టసభ సభ్యులు అవసరాలు గుర్తించి చర్యలు తీసుకోవాలి. ఇలా రాజ్యాంగాన్ని మనం పలుమార్లు సవరించుకున్నాం. విభజన ఎజెండా అంటూ కాంగ్రెస్, ఓవైసీ తదితరులు చేస్తున్న వాదనలో పసలేదు. ఇందులో ఎదురయ్యే అభ్యంతరాలను భవిష్య దృక్పథంతో పరిష్కరించే సూత్రం అవలంబించడం ద్వారా మోడీ ప్రభుత్వం దార్శనికతను ప్రదర్శించింది. ఇంకా కఠిన నిర్ణయాలు ఉండాలని మహారాష్ట్రకు చెందిన ఓ హిళా ఎంపి డిమాండ్ చేయడం గమనించాలి. అనేక వైవిధ్యాలు కలిగిన భారత్ వంటి దేశంలో సమాజానికి మేలు చేసే విధానాలు అవలంబించడం మంచిది. అయితే దురదృష్టవశాత్తు ఇంతకాలం ఇలాంటి విపరీత పరిణామాలను కాంగ్రెస్ అవలంబించింది. కేవలం ఓటు బ్యాంక్ రాజకీయాల కోసం చట్టాలను కూడా తమకు అనుకూలంగా మార్చుకున్న తీరును ఎండగట్టాల్సిందే. దేశవ్యాప్తంగా విస్తృత చర్చతోపాటు అధికార, విపక్షాల మధ్య తీవ్ర వాగ్వాదాలకు దారితీసిన వక్ఫ్ సవరణ బిల్లు 2025 ఎట్టకేలకు పార్లమెంట్ ఆమోదం పొందిన తీరు దార్శనికతను చూపింది. వక్ఫ్ ఆస్తుల నిర్వహణ అనగా, ఇస్లాం మతం ప్రకారం మతపరమైన లేదా దాతృత్వ కార్యాల కోసం శాశ్వతంగా అంకితమిచ్చిన ఆస్తుల నిర్వహణ, వాటిని దుర్వినియోగం కాకుండా పరిరక్షించడం, ఆయా ఆస్తులను మతపరమైన లేదా దాతృత్వ ప్రయోజనాలకు వినియోగించడం తదితర అజమాయిషీకి సంబంధించిన చట్టం 1995లో తీసుకురావడమైంది. ఇది పూర్తిగా శాశ్వతంగా మతపరమైన ప్రయోజనాల కోసమే ఉద్దేశించబడిందని చెప్పినా తదనంతరం దాని ఫలితాలు పరిశీలిస్తే కొందరికి ఆస్తులు కూడబెట్టేదిగా మారింది. అయితే ఈ చట్టం ఇస్లాం మత విశ్వాసాలను మించిపోయి న్యాయరహిత వక్ఫ్‌బోర్డులుగా మార్చివేసిందన్న ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యంగా ముస్లింలు మాత్రమే వక్ఫ్‌బోర్డు పాలక వర్గాల్లో సభ్యులుగా ఉంటారు. ఈ చట్టంలోని సెక్షన్ 40 ప్రకారం ఎక్కడైనా ఏదైనా ఆస్తి వక్ఫ్ ఆస్తి అని నమ్మకం కలిగితే ఆ సమాచారాన్ని సేకరించే అధికారం వక్ఫ్‌బోర్డులకు ఉంటుంది.ఆపై నిర్ణయించే అధికారం కూడా ఉంటుంది. అంతేకాదు ఈ నిర్ణయాలను అమలు చేయాలని సంబంధిత జిల్లా మెజిస్ట్రేట్‌లను ఆదేశించే అధికారం కూడా ఈ బోర్డులకు ఉంటుంది. ఈ అధికారాలు బోర్డులు ఫిర్యాదు దారులుగా, దర్యాప్తు సంస్థలుగా, న్యాయ వ్యవస్థలుగా తయారు చేసింది. ఇది భారతీయ న్యాయ వ్యవస్థ నిబంధనలకు, ఆచరణలకు విరుద్ధంగా ఉంంది. ఈ ప్రత్యేక అపరిమిత అధికారాలు దేశంలో అధిక శాతం

మంది ప్రజలకు,ముస్లింలకు, ముస్లిమేతరులకు కూడా ఆందోళన కలిగించేదిగా తయారయ్యింది. తప్పనిసరి గా దీన్ని మార్చవలసిన అవసరం ఉందని గ్రహించిన ప్రభుత్వం కొత్త సవరణ బిల్లును తీసుకుని రావాల్సి వచ్చింది. ఇదేదోఆషామాషీగా చేయలేదు. జెపిసిని నియించారు. సవరనలను స్వాగతించారు. పార్లమెంటు లో సుదీర్ఘ చర్చ తరవాత చట్టంగా మార్చారు. ఇప్పుడు కొత్తగా వచ్చిన వక్ఫ్ సవరణ బిల్లు పాత చట్టంలోని సెక్షన్ 40ను పూర్తిగా రద్దు చేసింది. ఇప్పుడు కొత్ చట్టం ప్రకారం ఏదైనా ఆస్తి వక్ఫ్‌ఆస్తి అనుకుంటే ప్రభుత్వ ఉన్నతాధికారి ముందు నిరూపించవలసి వస్తుంది. ఇంతకాలం అనేక చోట్ల ఇది వక్ఫ్ ఆస్తి అని ఆస్తులను గుంజుకున్న ఉదాహరణలు కోకొల్లలు. తమిళనాడులో ఇప్పుడు ఓ కేసులో కొంత భూమికి వక్ఫ్ నుంచి విముక్తి కలిగింది. సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్, రాష్ట్ర వక్ఫ్‌బోర్డుల వ్యవస్థల విషయంలో అపరిష్కృత విధానాలు కొత్త బిల్లులో చోటుచేసుకున్నాయి. ఇదివరకు చట్టంలో ఈ బోర్డుల్లో ముస్లింలే సభ్యులుగా ఉండేవారు. ఇస్లామిక్ మత విశ్వాసం ప్రకారం అంకితమైన ఆస్తులను పర్యవేక్షించేవారు. ఇప్పుడు కొత్త బిల్లు ప్రకారం ఈ బోర్డుల్లో ముస్లిమేతరులకు కూడా సభ్యులుగా చోటు కల్పించే వీలుంది. దీనివల్ల బోర్డులు మరింత సమర్థవంతంగా పనిచేస్తాయని చెబుతున్నారు. ముస్లిం ప్రార్థనా స్థలాలపై హిందువుల వివాదాలు ఇప్పటికే ముసురుకుంటున్నాయి. వీటిని పరిష్కరించాల్సి ఉంది. ముస్లిం పాలకుల దాడుల వల్ల అనేక హిందూదేవాలయాలు ధ్వంసం అయ్యాయి. ఆస్తులు అన్యాక్రాంతం అయ్యాయి.వాటికి పరిష్కారం దక్కే అవకాశం కూడా వచ్చింది. ప్రతిపాదిత చట్టం ముస్లింల పట్ల వివక్షతను చూపిస్తుందని వక్ఫ్ సవరణ బిల్లు ఆమోదాన్ని వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ ఎంపీ జావేద్ సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. అయితే రాజ్యాంగ పరిధిలో చట్టం చేసినందున దీనిని వ్యతిరేకించే అవకాశం ఉండదు.

# ఎమ్మిగనూరు పట్టణ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కృషికి గుర్తింపు

## నూతన నాయకులకు మిత్రబృందం నుంచి ఘన సత్కారం

కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి



ఎమ్మిగనూరు ఏప్రిల్ 7 సోమవారం పట్టణ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కమిటీలో నూతనంగా నియమితులైన ఉపాధ్యక్షులు శ్రీ ఉప్పర కోటకొండ నరసింహులు , ప్రధాన కార్యదర్శి శ్రీ మాల కొరిశెట్టి విశ్వనాథ్ గారిని వారి మిత్రబృందం ఆదరణతో, గౌరవంగా సన్మానించింది. పార్టీ పట్ల అంకితభావంతో, ప్రజల పట్ల సేవా తపనతో సాగుతున్న వీరి ప్రస్థానం %-% ఈ నియామకాల ద్వారా మరింత ఉజ్వలమవుతుందని కార్యక్రమంలో పాల్గొన్న వారు అభిప్రాయపడ్డారు.శ్రీ కోటకొండ నరసింహులు ఎప్పటి నుంచో పార్టీ కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొంటూ, స్థానిక స్థాయిలో ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తూ గుర్తింపు పొందారు. ఉపాధ్యక్ష పదవికి ఆయనను ఎంపిక చేయడం ద్వారా పార్టీ శ్రేణులు ఆయన నాయకత్వాన్ని మరింత అభివృద్ధి చెందేలా ప్రోత్సహించాయి. ఆయనతో పాటు ప్రజాప్రతినిధిగా ఉన్న ఆయన సతీమణి, వార్డు కౌన్సిలర్ శ్రీమతి పద్మ గారిని కూడా ప్రత్యేకంగా సన్మానించడం కార్యక్రమానికి మరింత పరిపూర్ణతను అందించింది.శ్రీ మాల కొరిశెట్టి విశ్వనాథ్ పార్టీతో అనుబంధాన్ని పార్టీ ఆవిర్భావం నుంచి కొనసాగిస్తూ, యువ నాయకుడిగా విస్తృతంగా ప్రజల్లో ఆదరణ పొందారు. ఆజ్ఞానంతో కాకుండా ఆచరణతో ముందుకెళ్లే తత్వంతో పనిచేసే విశ్వనాథ్ ప్రధాన కార్యదర్శిగా నియమితులవడం పార్టీకి ఒక కొత్త ఉత్సాహాన్ని అందించిందని మిత్రులు అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా పట్టణ కమిటీలో కీలక పదవిలో ఆయన నియామకం పట్ల పలువురు కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేశారు.ఈ సన్మాన కార్యక్రమంలో మిత్రబృందానికి చెందిన పలువురు యువకులు, పార్టీ అభిమానులు, స్థానిక నాయకులు హాజరై, నూతన నాయకులకు పూలహారాలతో స్వాగతం పలికారు. వారి నియామకంతో పార్టీ మరింత బలోపేతం అవుతుందన్న నమ్మకాన్ని వ్యక్తపరిచారు. నాయకులు తమపై పెట్టిన బాధ్యతను న్యాయంగా నిర్వహిస్తామని, ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ పార్టీ విలువలను ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా పలువురు కార్యకర్తలు మాట్లాడుతూ "నాయకత్వం అనేది పదవుల్లో కాక, ప్రజల మద్దతుతో నిర్మితమవుతుంది. నేడు నియమితులైన నరసింహులు విశ్వనాథ్ ఈ మాటకు జీవాంతరంగా నిలిచారు. వీరి నాయకత్వంలో ఎమ్మిగనూరులో పార్టీ మరింత బలోపేతం అవుతుంది," అని తెలిపారు.కార్యక్రమం ముగింపున చక్కటి సామరస్య వాతావరణంలో నూతన నాయకులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారితో ఫోటోలు తీసుకుంటూ, మిత్రబృందం ఆనందాన్ని వ్యక్తపరిచింది.

# స్పందనకు వందనం ...

### - సబ్ కలెక్టర్, ఎమ్మెల్యే ఆదేశాలతో చిలకల డోన్ గ్రామ సీసీ రోడ్డు పున ప్రారంభం

### ధన్యవాదాలు తెలిపిన ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు గుండు పోగుల నేపాల్





కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి మంత్రాలయం ఏప్రిల్ 7 సోమవారం మండలం చిలకల డోన్ గ్రామంలోని సీసీ రోడ్డు ను మొత్తం కాకుండా సగమే సీసీ రోడ్డు వేసినందుకు గ్రామ ప్రజలు బాధపడి ఏపీ ఎమ్మార్పీఎస్ గుండు పోగుల నేపాల్ తెలపడంతో స్థానికులు కష్టలను అర్థం చేసుకోని గ్రామ ప్రజల సమస్యను ఏపీ ఎమ్మార్పీఎస్ గుండు పోగుల నేపాల్, సబ్ కలెక్టర్ భారత్వాజ్ కు పిర్యాదు చేయడంతో సబ్ కలెక్టర్ స్పందించి సీసీ రోడ్డు సమస్యను వెంటనే పరిష్కారం చేయాలనీ అధికారులకు సూచనలు చేశారు. అధికారులు ఎమ్మెల్యే దృష్టి కి తీసుకొని వెళ్లడంతో ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి ప్రజా సమస్యల పై ప్రతి ఒక్కరూ ఎప్పటికి అప్పుడే స్పందించి పని చేయాలనీ తెలిపి గ్రామ రోడ్డు సమస్య పరిష్కర దిశగా పనులను చేయాలనీ అధికారులకు సూచనలు చేయడంతో గ్రామ సీసీ రోడ్డు పూర్తిగా వేయడం జరిగిందని గ్రామస్తులు, ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు గుండు పోగుల నేపాల్ సంతోషం వ్యక్తం చేశారు. సబ్ కలెక్టర్ భరద్వాజ్ కు, ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి కు, సర్పంచ్ గుజ్జుల నాగమ్మ, కు లకు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్, ప్రభాకర్, దావీద్, సత్య వేదమ్మ పాల్గొన్నారు

# మల్యాలలో విత్తన కొనుగోలు కేంద్రం ప్రారంభం.. గీత్త

### రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### సబ్సిడీపై రైతులకు బ్యాటరీ స్ప్రేయర్లు పంపిణీ

### హాజరైన నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య

నందికొట్కూరు ఉత్తేజిత ప్రతినిధి ఏప్రిల్ 7








- : ఆరుగాలం శ్రమించి రైతులు పండించిన పంటలకు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పిస్తుందని రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు . సోమవారం మండల పరిధిలోని మల్యాల గ్రామంలో మార్క్ ఫెడ్ ,నాఫెడ్ ఆధ్వర్యంలో శనగలు మినుములు, కందులు కనీస మద్దతు ధరకు సంబంధించి కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే గిత్త జయసూర్య చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురిశాయని , రైతుల వేసిన పంటలు బాగా పండి చేతిక వచ్చినట్లు తెలిపారు. ఖరీఫ్ సీజన్ లో మండల కేంద్రమైన మిడుతూరులో కంది కొనుగోలు కేంద్రం ప్రారంభించామని , రైతులకు 48 గంటల్లోనే వారి అకౌంట్లో నగదు జమ అయిందని పేర్కొన్నారు . ప్రభుత్వం రైతులకు మద్దతు ధర కంది రూ. 7550/-,మినుములు రూ 7400/- శనగలు రూ 5650/- ధర కల్పిస్తుందని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం

వ్యవసాయ యాంత్రీకరణ పథకం లో భాగంగా 50 శాతం సబ్సిడీపై రైతులకు హోండా స్ప్రేయర్లు మరియు బ్యాటరీ స్ప్రేయర్లు ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉమాదేవి,టిడిపి సీనియర్ నాయకులు మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి , నందికొట్కూరు వ్యవసాయ సహాయ సంచాలకులు సి. విజయశేఖర్, మార్క్ఫెడ్ అసిస్టెంట్ మేనేజర్ అనూష మరియు మండల వ్యవసాయ అధికారి పీ .షేక్ షావలి , గ్రామ టిడిపి నాయకులు బాల మద్దయ్య , అంజి బాబు, శంకర్ , కృష్ణ ,షాకీర్ రైతు సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనది.. సుశాంతి

### మల్లారెడ్డి మెడికల్ కళాశాల స్నాత కోత్సవంలో నందికొట్కూరు విద్యార్థినీ

### పట్టా అందుకుంటున్న ఎంబీబీఎస్ విద్యార్థినీలు

నందికొట్కూరు ఉత్తేజిత ప్రతినిధి ఏప్రిల్ 7 -





మానవ మనుగడలో వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనదని యువ డాక్టర్ ..మండ్లెం సుశాంతి తెలిపారు. హైదరాబాద్ లో ఇటీవల నిర్వహించిన మల్లారెడ్డి మహిళా మెడికల్ కళాశాలలో 2019 - 2025 వరకు ఎంబీబీఎస్ పూర్తి చేసిన 150 మంది విద్యార్థినీలకు కళాశాల స్నాత కోత్సవంలో భాగంగా కళాశాల యాజమాన్యం చేతుల మీదుగా గ్రాడ్యుయేషన్ పట్టా అందజేశారు. ఈ సందర్భంగా వారు యువ వైద్యులు సమాజసేవ చేయాలని, సమాజంలోని పేదలకు వైద్యం అందించాలన్నారు.పేదలకు వైద్య సేవలే లక్ష్యం....మండ్లెం సుశాంతి .. మెడికల్ విద్యార్థినీ .. నందికొట్కూర్‌మెడికల్ సీటు సంపాదించి పట్టా అందుకోవడం చాలా సంతోషంగా ఉంది. చిన్నప్పటి నుంచి డాక్టర్ కావాలని కోరిక తల్లిదండ్రుల ప్రోత్సాహంతో పిజీ పూర్తి చేసి పేదలకు మెరుగైన వైద్య సేవలే లక్ష్యం అన్నారు.చాలా



గర్వంగా ఉంది..మండ్లెం రామిరెడ్డిమెడికల్ విద్యార్థిని తండ్రి.. నందికొట్కూరుమల్లారెడ్డి మహిళా మెడికల్ కళాశాలలో నా కూతురు నాలుగేళ్లలో ఎంబీబీఎస్ పూర్తి చేసుకోవడం చాలా గర్వంగా ఉంది. పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించి మంచి పేరు తెచ్చుకోవాలి

# బిజెపిది ప్రజావ్యతిరేక విధానం

కర్నూలు: దేశంలో రోజురోజుకు ఫాసిజం పెరుగుతోందని సిపిఎం సీనియర్ నాయకులు గఫూర్ ఆందోళన వ్యక్తం చేశారు. బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక చర్యలకు పాల్పడుతోందని చెప్పారు. వక్ఫ్ సవరణ చట్టం ఏకపక్షమని అభిప్రాయపడ్డారు. ఇందులో ముస్లిమేతరులను సభ్యులగా చేయాలన్న నిర్ణయం సరికాదని అన్నారు.

మార్క్సిజాన్ని ముందుకు తీసుకోవాల్సిన బాధ్యత యువతపై ఉందన్నారు.కేంద్రంలోని బిజెపి మతోన్మాద శక్తుల మనువాద పాలన, ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేటీకరణ పేరుతో కార్పొరేట్లకు జాతి సంపదను అప్పచెప్పే విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. ఇకపోతే ఉపాధి కార్మికులను ఆదుకోవాలని అన్నారు. ఎండల తీవ్రత దృష్ట్యా వారికి కనీస వసతులు కల్పించాలని అన్నారు. ఏప్రిల్ మొదటి వారంలోనే ఎండలు ప్రతాపం చూపుతున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకు చేరాయి. ఈ ఎండలతో ఉపాధి కార్మికులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.

వేసవి నేపథ్యంలో గతంలో ప్రతిరోజూ ఒక్కో కార్మికుడికి రెండు లీటర్ల తాగునీటి కోసం రూ.5 వేతనంతో పాటు ఇచ్చేవారు. ఇప్పుడా పరిస్థితి లేదని కార్మికులు తెలిపారు. తట్టకు రూ.3, గునపానికి రూ.5 ఇవ్వడం కూడా నిలిపివేశారని చెబుతున్నారు. ఒఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచామని అధికారులు చెబుతున్నా క్షేత్ర స్థాయిలో మాత్రం పూర్తిగా అందట్లేదు. పని ప్రదేశంలో కనీస వసతులను కల్పించడం ప్రభుత్వం మరిచిందని పలువురు ఉపాధి కార్మికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పనులు చేస్తున్న కార్మికులను వసతుల గురించి ఆరా తీయగా నీడ కోసం కనీసం టెంట్లు కూడా లేవు. మండుటెండలో పనులు చేయాల్సి వస్తోందని ఉపాధి కార్మికులు వాపోయారు. ప్రథమ చికిత్స కిట్లు ఉన్నప్పటికీ మందులు ఉండడం లేదని వివరించారు. రెక్కాడితేనేగాని డొక్కాడని పరిస్థితి వీరిది. ఎండలున్నప్పటికీ పొట్టకూటి కోసం ఉపాధి పనులకు వెళ్లాల్సి వస్తోంది. టెంట్లుగానీ, తాగునీటి సౌకర్యంగానీ కల్పించడం లేదు. ఇంటి నుంచే తాగునీటిని పట్టుకెళ్తున్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే మందులు కూడా ఇవ్వడం లేదు. పని ప్రదేశాల్లో వారికి రోణ కల్పించాలని గఫూర్ కోరారు.

ఉత్తేజిత దినపత్రిక

# రాష్ట్ర మంత్రివర్యులు టీజీ భరత్ గారికి కర్నూల్ యం పి బస్తిపాటి నాగరాజ్ గారికి వినతి పత్రాలు అందిస్తున్న సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**

ఉమ్మడి కర్నూల్ జిల్లా ఏప్రిల్ 7 సోమవారం వ్యాప్తంగా రోడ్లకు ఇరుపక్కల చెట్లు లేని ప్రాంతాల్లో చెట్లు నాటించే ఏర్పాటు చేయాలి
నీటి వృధా అయ్యే ప్రతి చోట ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలి. జల సంక్షోభాన్ని అరికట్టాలి
కల్తీ మహమ్మారిని నిర్మూలించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలి
సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి




ఉమ్మడి కర్నూల్ :- భూమి బ్రతకాలంటే లక్షన్నర కోట్ల మొక్కలు నాటి మహా వృక్షాలుగా చేయాలని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్న నేపథ్యంలో మన దేశంలోను, రాష్ట్రంలోను, జిల్లాల్లోను,మండలాల్లోను, గ్రామాల్లోను చెట్లు లేకపోతే భూమి పై కాలుష్యం పెను ప్రమాదంగా మారుతుందని,మనిషికి ప్రాణవాయువు అయిన ఆక్సిజన్ విడుదల చేస్తూ ఆరోగ్యాన్ని అందించడంలో చెట్లు కీలకమైనవి. కాబట్టి చెట్టు లేకపోతే మనిషి భూమిపై జీవించలేడు. చెట్లు అవస్యకత గురించి ప్రజల్లో విశృత అవగాహన కల్పించి మొక్కలు నాటి వాతావరణ కాలుష్యాన్ని నివారించే కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని,అలాగే ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసి భూగర్భ జలాలు పెంపొందించడానికి నీటి వృధా అయ్యే ప్రతి చోట ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయించి నీటిని వృధా చేయకుండ జల సంక్షోభాన్ని అరికట్టాలని ,అలాగే డయేరియా విజృంభిస్తున్న నేపథ్యంలో డయేరియా మరియు ఇతర అనారోగ్య సమస్యలు రాకుండా రోడ్డు ఇరుపక్కల అమ్ముతున్నటువంటి టిఫిన్స్, బజ్జి, వడలు ఆహార పదార్థాలపై దుమ్ము ధూళి పడకుండా వ్యాపారస్తులకు అవగాహణ కలిగించాలని అలాగే గోబీ నూడిల్స్ లో హానికరమైన రసాయనాలు వాడకుండా వ్యాపారస్తులకు అవగాహన కల్పించి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని ఏప్రిల్ 07 వ తేదీ సోమవారం కర్నూల్ లో రాష్ట్ర మంత్రివర్యులు టీజీ భరత్ గారికి, కర్నూల్ యం పి బస్తిపాటి నాగరాజ్ గారికి సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి వినతి పత్రాలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లడుతూ ఉమ్మడి కర్నూల్ జిల్లా లో మెయిన్ రోడ్లు నందు అవకాశం ఉన్నచోట్ల రోడ్డు ఇరుపక్కల చెట్లను నాటే ఏర్పాటు చెయ్యాలని జిల్లాలోని అన్ని వీధులలో ఇంటి దగ్గర చెట్టు వేసుకునే అవకాశం ఉన్న ప్రతి ఒక్కరికి ఒక మొక్క ఇచ్చి చెట్లను పెంచే విధంగా అవగాహణ కల్పించి వాతావరణ కాలుష్యాన్ని నివారించాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి కోరారు అలాగే వర్షం నీరు వృదా కాకుండా భూగర్భంలోకి మళ్లించేందుకు ఇంకుడు గుంతలను కట్టించాలి. వర్షాలకు సమృద్ధిగా ప్రవహించే వరదనీరు డ్రైనేజీలు, కాలువల్లో కలిసిపోతూ నిరుపయోగంగా మారుతోంది. ఈ నీటిని ఇంకుడు గుంతల్లోకి మళ్లించి భూగర్భ జలమట్టాలు పెంపొందించేందుకు చర్యలు తీసుకోవాలని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి వేడుకుంటున్నారు. భూగర్భ జలాలు అడుగంటిపోకుండా

మంచి ప్రణాళికలు ఏర్పాటు చెయ్యాలి. ఇప్పటికే పెద్ద పెద్ద నగరాలలో బోర్వెల్స్ ఎండిపోయాయని జలమండలి శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కావున సమాజంలోని అన్ని చేతి (బోరంగి) బోర్ల దగ్గర, వాటర్ ప్లాంట్ల దగ్గర నీరు వృధా చాలా అవుతున్నాయి. అక్కడ ప్రభుత్వం ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసి నీటి వృధా కాకుండా

చేయాలని ప్రభుత్వాన్ని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి వేడుకుంటున్నారు. అలాగే డయేరియా విజృంభిస్తున్న నేపథ్యంలో రోడ్ల మీద అమ్ముతున్న తినుబండారాలపై దుమ్ము ధూళి పడకుండా తగిన ఏర్పాటు చేసుకునే విధంగా అవగాహన కల్పించి అలాగే కల్తీ ఆహార పదార్థాలు, కల్తీ ఆహార వస్తువులు అమ్మకుండా అవగాహణ కల్పించి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని ఇచ్చిన వినతి పత్రంలో 8 ప్రజా సమస్యలను పరిష్కరించాలని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి వేడుకున్నారు.

## బీసీ కార్పొరేషన్ రుణాలు మంజూరు విషయంలో నిర్లక్ష్యం తగదు




**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిది**

మంత్రాలయం ఏప్రిల్ 7 సోమవారం
అర్హులైన బీసీ లబ్ధిదారులకు తక్షణమే కార్పొరేషన్ రుణాలు మంజూరు చేయాలి లిబిఎస్ఎస్ ఆంధ్ర ప్రదేశ్ అధ్యక్షుడు రామతీర్థం అమరేష్ ఎస్ఎస్ జిల్లా కార్యదర్శి బోయ విజయ ఆధ్వర్యంలో బీసీ కార్పొరేషన్ రుణాలు తక్షణమే మంజూరు చేయాలని లిఈఓఆర్డి ప్రభావతి గారికి గ్రీవెన్స్ లో రిప్రజెంటేషన్ సమర్పించారు ఈ కార్యక్రమానికి వచ్చిన స్టేట్ ప్రెసిడెంట్ లిరామతీర్థం అమ్రేష్ మాట్లాడుతూ ఉన్నత విద్యలు చదువుకొని బిజినెస్ లో నైపుణ్యం ఉన్న ఎంతోమంది యువత బీసీ కార్పొరేషన్ రుణాలు ద్వారా లిఆర్థిక లబ్ధి పొందాలని అప్లై చేసుకుని నేటికీ మూడు నెలలు అవుతున్న ఇంతవరకు ఎంపీడీవో కార్యాలయం నుండి ఫైలు కదలకపోవడం చాలా దారుణం అన్నారు, మంత్రాలయంలో ఎంపీడీవో వ్యవస్థ పనిచేస్తుందో లేదో అర్థం కాదన్నారు, తక్షణమే అర్హులైన లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేసే విధంగా లిబ్యాంకులకు రేఫర్ చేయాలన్నారు లేని పక్షంలో బిఎస్ఎస్ ఆధ్వర్యంలో లిఉద్యమాలకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లిబిఎస్-ఎస్ కర్నూలు జిల్లా కార్యవర్గ సభ్యులు దేవపుత్ర, నరసింహస్వామి, రామకృష్ణ, బోయ రామాంజనేయులు, శివరాముడు, రాధమ్మ, బి రంగన్న ,తిమ్మప్ప, లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

# డా.బి.ఆర్.అంబేద్కర్ 134 వ జయంతిని జయప్రదం చేయండి!

**కరపత్రములను విడుదల చేసిన ఉత్సవ కమిటి నేతలు**

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి ఎమ్మిగనూరు. ఏప్రిల్ 7 సోమవారం**



భారత రాజ్యాంగ నిర్మాత, డా. బి.ఆర్.అంబేద్కర్ 134 వ జయంతిని పురస్కరించుకొని ఏప్రిల్ 14న ఎమ్మిగనూరు పట్టణంలో... మండల తహశీ ల్దార్ కార్యాలయం ఆవరణం నందు భారత రాజ్యాంగం ఆమోదించి 75 ఏళ్లు నిండిన సందర్భంగా వేలాది మంది దళిత, బహుజన,గిరిజనులతో... రాజ్యాంగ వజ్రోత్సవాలను తలపెట్టినట్లు డా.బి.ఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటి కన్వీనర్ యస్.దేవ సహాయం, కమిటి చైర్మన్ పరె గెల భాస్కర్, కమిటి వైస్ చైర్మన్ బుడగ జంగం రుద్రాక్షల పెద్దయ్య లు తెలిపారు. సోమవారం అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటి నాయకులు కదిరికోట ఆదెన్న, జి.ఆనంద్ చైతన్య మాదిగ ఇతర నేతలతో కలిసి కరపత్రంలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మునుపెన్నడూ జరగని రీతిలో.. ఏప్రిల్ 14న ఉదయం 10 గంటలకు పట్టణంలోని ఆది ఆంధ్ర పాఠశాల, ఎం.బి. చర్చి దగ్గర నుండి సభా స్థలం వరకు భారీ ర్యాలీ ఉంటుందన్నారు. అనంతరం జరిగే అంబేద్కర్ జయంతోత్సవ సభ, రాజ్యాంగం వజ్రోత్సవ వేడుకల్లో వేలాదిమందిని ఉద్దేశించి వక్తలు ప్రసంగిస్తారని తెలిపారు. ర్యాలీలో యువకుల చేత కర్ర సాము విన్యాసాలు, కోలాటాలతో పాటు వందకు పైగా డప్పులతో "దరువు" ఉంటుందన్నారు. కర్నూలుకు చెందిన ప్రజా నాట్య మండలి వారిచే ర్యాలీలో నృత్య ప్రదర్శన జరుగుతోందన్నారు. కావున ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని ఎస్సీ,ఎస్టీ, బీసీ,మైనార్టీ వర్గాల ప్రజలు, ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో... అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటి సభ్యులు ప్రముఖ చిన్న పిల్లల వైద్యులు డి.బాలయ్య, మాల ఉసేని, టీచర్ ఎరుకల కృష్ణ, టీచర్ ఆరెకంటి భాస్కర్, గంజహళ్లి మహాదేవ్ మాదిగ, బుడగ జంగం రుద్రాక్షల దస్తగిరి,యస్.రాజు, సోగనూరు ఆనందరావు, కనకవీడు రాజు, రోజా ఆర్ట్స్ ఉసేని, కలుగొట్ల మాల రాజా రమేష్, సుమాల అంతోని లతోపాటు వివిధ గ్రామాల ప్రతినిధులు గుడికల్ స్వామి దాసు, కోటేకల్ బాలస్వామి, బనవాసి జేమ్స్, గురజాల దేవరాజు, ముగతి నరసన్న, హాలహర్వి బుదూరు ప్రకాశం, గంగవరం శాంతిరాజు, కె. తిమ్మాపురం మల్లేష్, గార్లదిన్నె ప్రకాశం, పూల చింత నగేష్, ఇబ్రహీంపురం యేసు రాజు, చిన్న కొత్తిలి జయరాజు, కడివెల్ల పరమేష్, కందనాతి దేవదాసు, కంబలదిన్నె రాముడు, దేవెబెట్ట హనుమంతు, టి. సోమల గూడూరు రాజు, ఎమ్మిగనూరు పట్టణం నాయకులు అలవాల నాగరాజు, కూలూరు ఇసాక్, కదిరి కోట అశోక్ ఆర్ట్స్, ఎరు కల శివ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## హెడ్ కానిస్టేబుల్ నుండి ఎస్ఐగా పదోన్నతి

**- ఎక్సైజ్ ఎస్సైగా భాష్యం శ్రీనివాసులు గ్రామాలలో నాటు సారాను నిర్మూలిద్దాం**

**నందికొట్కూరు ఉత్తేజిత ప్రతినిధి ఏప్రిల్ 7 -:**



నాటు సారా పై గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు అవగాహన కల్పించి రాష్ట్రంలో నాటు సారాను నిర్మూలించేందుకు ప్రభుత్వం నవోదయ కార్యక్రమం ప్రారంభించిందని ఎక్సైజ్ ఎస్సై భాష్యం శ్రీనివాసులు అన్నారు . సోమవారం స్థానిక ఎక్సైజ్ స్టేషన్ లో ఎస్సైగా బాధ్యతలు స్వీకరించారు . ముందుగా తన జాయినింగ్ రిపోర్ట్ ను నందికొట్కూరు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎస్ .రామాంజనేయులు కు అందజేశారు.
కర్నూలు జిల్లా పత్తికొండ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న భాష్యం శ్రీనివాసులు, ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ గా పదోన్నతి పైన నందికొట్కూరు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ కు వచ్చారు. ఎస్సైకి ఎక్సైజ్ సిబ్బంది స్వాగతం పలుకుతూ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్టేషన్ ఎస్.ఐ జఫరుల్లా, హెడ్ కానిస్టేబుల్ శంకర్ నాయక్ ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పండుగ వాతావరణంలో శ్రీ సీతారాముల కల్యాణోత్సవం


**ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడేలా ఏర్పాట్లు**

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి, ఏప్రిల్ 07**



ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏప్రిల్ 11న జరగనున్న శ్రీ సీతారాముల కల్యాణోత్సవం పండుగ వాతావరణంలో భక్తులందరూ వీక్షించేలా ఏర్పాట్లు చేపట్టాలని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి శ్రీ ఆనం రామనారాయణరెడ్డి సూచించారు. ఈ సందర్భంగా ఒంటిమిట్ట లోని పరిపాలనా జరిగిన సమీక్షాలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర విభజన అయ్యాక రాష్ట్ర దేవాదాయ శాఖ నుండి ఒంటిమిట్ట ఏకశిలానగరాన్ని 2015లో అప్పటి ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో టిటిడిలో విలీనం చేశారని, అప్పటి నుండి రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో టిటిడి ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టారని గుర్తు చేశారు. 2024లో కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రస్తుత ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు సూచనలతో తొలిసారి శ్రీ సీతారాముల కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలిపారు. ఆగమ శాస్త్రం ప్రకారం ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడేలా ఆలయాల్లో ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. శ్రీ నారా చంద్ర బాబు నాయుడు ఒంటిమిట్టలో సీతారాముల కళ్యాణం వైభవంగా జరిపించాలని,
అన్నమయ్య నివసించిన ప్రాంతం కనుక ఇక్కడే టీటీడీ ఆధ్వర్యంలో కళ్యాణం నిర్వహించాలని గౌరవ ముఖ్యమంత్రివర్యులు భావించారని గుర్తు చేశారు.
ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి ఆలయాన్ని మరింత అభివృద్ధి చేయాలని నిర్ణయించారని తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వ పండుగకు ముత్యాల తలంబ్రాలు సమర్పించదానికి ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు వస్తున్నారని వెల్లడించారు. ఈ ఉత్సవాన్ని తిలకించేందుకు విశేషంగా భక్తులు వచ్చే అవకాశం ఉందని అందుకు తగ్గట్టుగా టిటిడి , జిల్లా యంత్రాంగం సమన్వయంతో ఏర్పాట్లు చేపట్టాలని అధికారులను కోరారు. సీఎం గారు వచ్చి వెళ్లేంత వరకు పోలీస్ యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని కోరారు. హైవే సెక్టార్ లలో తిరుపతి, నెల్లూరు, అన్నమయ్య జిల్లాల నుండి అంబులెన్స్ లను అదనంగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు.
సీసీ కెమెరాలు , డ్రోన్ కెమెరాలు పెంచాలని, వేసవి నేపథ్యంలో ఫైర్ సర్వీస్ మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. భక్తులు వెలుపలికి సులువుగా వచ్చేందుకు వీలుగా ఏర్పాట్లు చేయాలని,
పార్కింగ్ కొరకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు.
ఒంటిమిట్ట ఆలయాన్ని ఒక గొప్ప పుణ్య క్షేత్రంగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు.



రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి మరియు కడప జిల్లా ఇంఛార్జి మంత్రి శ్రీమతి ఎస్. సవిత మాట్లాడుతూ,
అందరూ కలిసి కట్టుగా సమిష్టిగా పనిచేసి శ్రీ సీతారాముల కళ్యాణోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు. కల్యాణ వేదిక ప్రవేశ, నిష్క్రమణ మార్గాల్లో భక్తులకు ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. పరిపాలనా భవనంలోని సమావేశ మందిరంలో జరిగిన సమీక్షలో కల్యాణ వేదిక వద్ద భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకుని భక్తులకు మెరుగైన సౌకర్యాలు ఏర్పాటు చేయాలని మంత్రులు సూచించారు. గ్యాలరీల్లో భక్తులకు కల్పించాల్సిన వసతులు ఇతర ఏర్పాట్లపై జిల్లా అధికారులతో చర్చించారు. కడప జిల్లా ఎస్పీతో సమన్వయం చేసుకుని పోలీసులు, టీటీడీ విజిలెన్స్ సిబ్బంది పటిష్ట బందోబస్తు, సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. ట్రాఫిక్ కు ఇబ్బంది లేకుండా, వాహనాల పార్కింగ్, భక్తుల అవసరాలకు తగినన్ని ఆర్ టిసి బస్సులు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. కళ్యాణ వేదిక వద్ద బారికేడ్లు, అన్న ప్రసాదము కౌంటర్లు, లైటింగ్, వైద్యశిబిరాలు, మరుగుదొడ్లు, అదనపు పారిశుద్ధ్య సిబ్బంది తదితర అంశాలపై చర్చించారు.సమీక్షకు ముందు కల్యాణోత్సవానికి జరుగుతున్న ఏర్పాట్లపై రాష్ట్ర మంత్రులకు జిల్లా కలెక్టర్, టిటిడి జేఈవో, జిల్లా ఎస్పీ, టిటిడి సివిఎస్వో లు నివేదించారు. అంతకుముందు కల్యాణ ప్రాంగణం వద్ద భక్తుల కోసం చేపడుతున్న ఏర్పాట్లను రాష్ట్ర మంత్రులు శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి, శ్రీ ఎం. రామ్ ప్రసాద్ రెడ్డి, శ్రీమతి ఎస్. సవిత జిల్లా కలెక్టర్ శ్రీ సి. శ్రీధర్, జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్, టిటిడి జేఈవో శ్రీ వి వీరబ్రహ్మం, సివిఎస్వో శ్రీ హర్షవర్ధన్ రాజు, జిల్లా జాయింట్ కలెక్టర్ సర్వశ్రీ అదితి సింగ్ ఉన్నతాధికారులతో కలిసి సోమవారం పరిశీలించారు. ముందుగా రాష్ట్ర మంత్రులు శ్రీ కోదండరామ స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయం వద్దకు చేరుకున్న మంత్రులకు టీటీడ%ా

## ముఖ్యమంత్రి పర్యటనలో సిఎం ఇచ్చిన హామీ మేరకు గృహ మంజూరుతో ఒక లక్ష రూపాయల చెక్కును అందచేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి,ఏప్రిల్07:**



తిరుపతి జిల్లాలో తిరుచానూరు నందు AG&P ప్రథమ్థింక్ గ్యాస్ కంపెనీ వారి డొమెస్టిక్ పైప్లైన్ సహజ వాయు సరఫరా ప్రారంభ కార్యక్రమ పర్యటన నేపథ్యంలో ఈ సంవత్సరం జనవరి 12న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు గృహ సందర్శన సమయంలో కుటుంబంలోని మహిళ కె. లీలావతి, భర్త శరవణ వారు తమకు ఇల్లు మంజూరు చేయమని, ఆర్థిక సహాయం చేయాలని కోరగా సిఎం గారు సమ్మతించి తగు చర్యలు తీసుకోవాలని తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ గారికి ఆదేశాలు ఇచ్చారు.ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి గారి పర్యటనలో ఇచ్చిన ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ నేటి సోమవారం సదరు గృహిణి కే. లీలావతి దంపతులకు ఒక లక్ష రూపాయల చెక్కును గృహ మంజూరుతో అందించారు.ఈ నేపథ్యంలో సదరు దంపతులు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు.

# టీటీడీకి రూ.కోటి విరాళం

**టీటీడీ నిర్వహిస్తున్న వివిధ పథకాలకు సోమవారం రూ.కోటి విరాళంగా అందింది.**

**తిరుమల,ఉత్తేజిత ప్రతినిధి, ఏప్రిల్ 07.**



ఒడిశాకు చెందిన శివమ్ కాండేవ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఎస్వీ ప్రాణదాన ట్రస్టుకు రూ.20 లక్షలు, ఎస్వీ గోసంరక్షణ ట్రస్టుకు రూ.20 లక్షలు, స్విమ్స్ ట్రస్టుకు రూ.20 లక్షలు, ఎస్వీ సర్వ శ్రేయాస్ ట్రస్టుకు రూ.10 లక్షలు, ఎస్వీ అన్న ప్రసాదం ట్రస్టుకు రూ.10 లక్షలు విరాళంగా అందించింది.అదే రాష్ట్రానికి చెందిన బలభద్ర డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఎస్వీ గోసంరక్షణ ట్రస్టుకు రూ.10 లక్షలు, ఎస్వీ అన్న ప్రసాదం ట్రస్టుకు రూ.10 లక్షలు విరాళంగా ఇచ్చింది.ఈ మేరకు శ్రీవారి ఆలయంలోని రంగ నాయకులు మండపంలో టీటీడీ అదనపు ఈవో శ్రీ సి.హెచ్.వెంకయ్య చౌదరికి కదిరి ఎమ్మెల్యే శ్రీ కందికుంట వెంకట ప్రసాద్ ఆధ్వర్యంలో ఆ కంపెనీల ప్రతినిధి శ్రీ వై.రాఘవేంద్ర విశ్వకర్మ విరాళం డీడీలను అందజేశారు.

ఉత్తేజిత దినపత్రిక



## భారీ నష్టాల్లో సూచీలు..
## 9.5 లక్షల కోట్లు ఆవిరి



ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలతో భారీ నష్టాలు చవిచూశాయి. ట్రంప్ విధించిన టారిఫ్‌ల కారణంగా వాణిజ్య యుద్ధ భయాలు నిన్నటి అమెరికా మార్కెట్లతో పాటు నేటి ఆసియా మార్కెట్లనూ కుదిపేశాయి. ముఖ్యంగా మెటల్, ఐటీ, ఫార్మా స్టాక్స్‌లో అమ్మకాలు వెల్లువెత్తాయి. దీంతో సెన్సెక్స్ 900 పాయింట్లకు పైగా నష్టపోగా.. నిఫ్టీ మళ్లీ 23వేల దిగువకు చేరింది. బీఎస్‌ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ దాదాపు రూ.9.5 లక్షల కోట్లు క్షీణించి రూ.403 లక్షల కోట్లకు చేరింది.

సెన్సెక్స్ ఈ ఉదయం 76,160.09 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 76,295.36) స్వల్ప నష్టాల్లో ప్రారంభమైంది. ఆ తర్వాత రోజంతా నష్టాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 75,240.55 పాయింట్ల వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 930.67 పాయింట్ల నష్టంతో 75,364.69 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 345.65 పాయింట్ల నష్టంతో 22,904 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ రూ.85.22గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో టాటా స్టీల్, టాటా మోటార్స్, ఎల్అండ్‌టీ, అదానీ పోర్ట్స్ ఇండస్ఇండ్ బ్యాంక్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. బజాజ్ ఫైనాన్స్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, నెస్లే ఇండియా, ఐసీఐసీఐ బ్యాంక్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ భారీగా క్షీణించి 67.15 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 3118 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

## ఐఫోన్ ధరలకు రెక్కలు..!

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మొదలుపెట్టిన వాణిజ్య యుద్ధం దెబ్బకు యాపిల్ సంస్థ విలవిల్లాడనుంది. ఐఫోన్ ధరలు గణనీయంగా పెరిగే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. మోడల్‌ను బట్టి వీటి ధరలు 30-40శాతం వరకు పెరగవచ్చని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. ఐఫోన్లు చైనాలో తయారవుతాయి. దీంతో ట్రంప్ ప్రకటించిన టారిఫ్‌లు వీటిపై పడతాయి. ఈనేపథ్యంలో సంస్థ వీటిని భరించడమా.. లేక వినియోగదారులపై మోపడమా అనేది యాపిల్ నిర్ణయించాల్సి ఉంది.

చాలామందికి అందుబాటులో ఉండే ఐఫోన్ 16 మోడల్ ధర 799 డాలర్లు (రూ.68 వేలు). యాపిల్ కనుక పన్నుల భారం వినియోగదారుల పైకి బదలాయిస్తే.. ఇది 1,142 డాలర్లకు (రూ.97వేలు)కు చేరవచ్చని అంచనా. ఇక ప్రీమియం మోడల్ ఐఫోన్ 16 ప్రోమ్యాక్స్ (1టెరాబైట్ మోడల్) 2,300 డాలర్లకు (రూ.2 లక్షలకు) చేరవచ్చు. గతంలో యాపిల్ అదనపు పన్నులు తప్పించుకొనేందుకు ప్రత్యేక మినహాయింపులు పొందింది. కానీ, ఈసారి అవేవీ లభించేలా లేవు. అమెరికా వ్యాపార సంస్థలు చైనా నుంచి తమ ఫ్యాక్టరీలను తరలించేలా ఒత్తిడి పెంచేందుకు ట్రంప్ అదనపు పన్నులు విధించారు. ఇప్పటికే ఐఫోన్ల విక్రయాలు ప్రధాన మార్కెట్లలో అనుకున్న స్థాయిలో లేవు. దీనికితోడు తాజా పన్నుల కారణంగా ధరలు పెరిగితే.. వాటిపై మరింత ప్రతికూల ప్రభావం పడొచ్చు. దీంతో కస్టమర్లు ఇతర ఆప్షన్లపై దృష్టిపెట్టే అవకాశం ఉంది. ముఖ్యంగా యాపిల్ ప్రధాన పోటీదారు శామ్‌సంగ్ లబ్ధిపొందే అవకాశం ఉంది.

## టీవీఎస్ అపాచీకి 20 ఏళ్లు..
## 60 లక్షలు దాటిన విక్రయాలు

దేశీయ ద్విచక్ర వాహన తయారీ సంస్థ టీవీఎస్ మోటార్ సరికొత్త మైలురాయిని నమోదు చేసింది. తన ఫ్లాగ్‌షిప్ మోటార్‌సైకిల్ అపాచీ అమ్మకాల్లో దుమ్మురేపింది. ప్రపంచవ్యాప్తంగా 6 మిలియన్ల (60 లక్షల)కు పైగా బైక్‌లను విక్రయించింది. అపాచీ బైక్‌లను ప్రవేశపెట్టి 20 ఏళ్లు పూర్తి చేసుకున్న వేళ టీవీఎస్ ఈ ఘనతను సొంతం చేసుకోవడం విశేషం. 2005లో టీవీఎస్ అపాచీ 150 పేరిట తొలి బైక్‌ను లాంచ్ చేసింది. అప్పటి నుంచి బైక్ పనితీరులో విప్లవాత్మక మార్పులు చేస్తూ, అధునాతన ఫీచర్లను ఎప్పటికప్పుడు అందిస్తూ వచ్చింది.



## రూ.18,658 కోట్ల పెట్టుబడితో
## 3 రాష్ట్రాల్లో రైల్వే ప్రాజెక్టులు



మహారాష్ట్ర, ఒడిశా, ఛత్తీస్‌గఢ్‌లలో రూ.18,658 కోట్ల పెట్టుబడితో కూడిన నాలుగు రైల్వే మల్టీట్రాకింగ్ ప్రాజెక్టులను కేంద్ర మంత్రివర్గం ఆమోదించింది. 1,247 కి.మీ. విస్తీర్ణంలో ఉన్న ఈ ప్రాజెక్టులలో ఛత్తీస్‌గఢ్‌లో కొత్త లైన్, మహారాష్ట్రలో లైన్ డబ్లింగ్, ఒడిశాలో అదనపు లైన్లు ఉన్నాయి. ఈ ప్రాజెక్టులలో, ఛత్తీస్‌గఢ్‌లో కొత్త 615 కి.మీ. రైల్వే లైన్ నిర్మాణం కోసం రూ.8,741 కోట్ల పెట్టుబడిని కేబినెట్ ఆమోదించింది. ఈ మార్గంలో రోడ్డు రవాణాతో పోలిస్తే రూ.2,520 కోట్ల లాజిస్టికల్ ఖర్చులు ఆదా అవుతాయని భావిస్తున్నారు. ఖర్సియా - నయా రాయ్‌పూర్ - పర్మల్‌కాస లైన్, బలోడా బజార్ వంటి ప్రాంతాల్లో సిమెంట్ ప్లాంట్లతో సహా కొత్త పారిశ్రామిక యూనిట్ల స్థాపనకు ఈ రైల్వే ప్రాజెక్టు..మార్గం సుగమం చేస్తుంది.

# మన స్టార్టప్‌లు చిప్స్, ఐస్‌క్రీమ్‌ల దగ్గరే ఆగిపోకూడదు

### పీయూష్ గోయల్ కీలక వ్యాఖ్యలు

భారత్ స్టార్టప్‌లను ఉద్దేశించి కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్ కీలక వ్యాఖ్యలు చేశారు. దేశంలోని పలు అంకుర సంస్థలు ఫుడ్ డెలివరీ, బెట్టింగ్, ఫాంటసీ స్పోర్ట్స్ వంటి యాప్‌లపై ఎక్కువగా దృష్టి సారించాయన్నారు. కానీ చైనాలోని స్టార్టప్‌లు మాత్రం ఇందుకు భిన్నమైన రంగాలను ఎంచుకుంటున్నాయని చెప్పారు.

"దేశంలో ప్రస్తుతం ఉన్న స్టార్టప్‌ల పరిస్థితి చూస్తే.. మనం ఫుడ్ డెలివరీ యాప్స్‌పై దృష్టిసారించాం. ఇలాంటి వాటి వల్ల దిగువ శ్రేణి కార్మికులు తయారై సంపన్నులు కాలు బయటపెట్టకుండా ఆహారం పొందగలుతున్నారు. ఇదే సమయంలో చైనా సంస్థలు ఏఐ, ఈవీలు, సెమీ కండక్టర్ల రంగాలను ఎంచుకుంటున్నాయి. భారత్‌లో డీప్-టెక్ స్టార్టప్‌లు పరిమిత సంఖ్యలోనే వస్తున్నాయి. ఆ రంగంలో కేవలం 1,000 స్టార్టప్‌లు మాత్రమే ఉండటం ఆందోళనకర పరిస్థితి. ఇక్కడి యువతరం గొప్ప ఆలోచనలు రూ.25 లక్షలు, రూ.50 లక్షలకు విదేశీ కంపెనీలకు అమ్ముడుపోతున్నాయి. కొత్త అంకుర సంస్థలు భవిష్యత్ తరాల కోసం దేశాన్ని సిద్ధం చేయాలి. మనం ఐస్‌క్రీం, చిప్స్ అమ్మడం దగ్గరే ఆగిపోకూడదు. డెలివరీ బాయ్స్/గర్ల్స్‌గానే మిగిలిపోదామా? అదే భారత్ లక్ష్యమా..?



అది అంకురాల ఉద్దేశం కాదు" అని స్టార్టప్ మహాకుంబ్ కార్యక్రమంలో తన అభిప్రాయాన్ని వెల్లడించారు.

**విమర్శించడం తేలిక: జెప్టో సీఈఓ**

పీయూష్ గోయల్ వ్యాఖ్యలపై క్విక్ కామర్స్ సంస్థ జెప్టో సీఈఓ అదిత్ పలిచా స్పందించారు. విమర్శించడం తేలిక అంటూ మంత్రి వ్యాఖ్యలను తప్పుబట్టారు. "యూఎస్, చైనాలోని డీప్ టెక్ నైపుణ్యంతో పోల్చి, భారత్‌లోని కన్స్యూమర్ ఇంటర్నెట్ స్టార్టప్‌లను విమర్శించడం చాలా తేలిక. ప్రస్తుతం జెప్టోలో 1.5 లక్షల మంది ఉపాధి పొందుతున్నారు. 3.5 సంవత్సరాల క్రితం అసలు ఆ సంస్థే లేదు. మేం పన్నులు చెల్లిస్తున్నాం. దేశంలోకి విదేశీ పెట్టుబడులు వచ్చాయి. సరఫరా గొలుసులను నిర్వహించేందుకు వందల కోట్ల పెట్టుబడులు పెట్టారు. భారత ఆవిష్కరణల్లో ఇదొక అద్భుతం కాకపోతే.. మరి దీన్ని ఏమంటారో నాకు తెలియదు.

భారత్‌కు భారీస్థాయిలో ఏఐ మోడల్ ఎందుకు లేదు..? ఎందుకంటే, అమెజాన్, ఫేస్‌బుక్, అలీబాబా, గూగుల్ వంటి పెద్ద ఇంటర్నెట్ సంస్థలు ఇక్కడ లేవు. అవి కూడా కన్స్యూమర్ ఇంటర్నెట్ కంపెనీలుగా ప్రస్థానం మొదలుపెట్టినవే. అవే ఏఐ వంటి ఆవిష్కరణలను ముందుకు తీసుకెళ్తున్నాయి. వాటి వద్ద విస్తృత డేటా, టాలెంట్, పెట్టుబడులు ఉన్నాయి. అందుకే అది సాధ్యమైంది. స్టార్టప్ ఎకోసిస్టమ్, ప్రభుత్వం, మూలధనాన్ని కలిగి ఉన్న యాజమాన్యాలు.. ఈ స్థానిక ఛాంపియన్లకు మద్దతు ఇవ్వాలి. అంతేగానీ ఎదగడానికి ప్రయత్నిస్తున్నవారిని అణచి వేయకూడదు" అని పలిచా అన్నారు. భారత స్టార్టప్‌లను తక్కువ చేయొద్దని, డీప్‌టెక్ సంస్థల వృద్ధి కోసం ప్రభుత్వం ఎలాంటి సహాయం అందిస్తోందని ఇన్ఫోసిస్ మాజీ సీఎఫ్ఓ మోహన్‌దాస్ పాయ్ ప్రశ్నించారు.

# ఎఫ్‌డీ రేట్లలో కోత పెట్టిన బ్యాంకులు



గత కొన్ని నెలలుగా ఫిక్స్‌డ్ డిపాజిట్లపై అధిక వడ్డీ రేట్లను అందించిన బ్యాంకులు.. ఇప్పుడు రేట్లు తగ్గించడం మొదలుపెట్టాయి. ప్రముఖ బ్యాంకులు ఇప్పటికే వడ్డీ రేట్లను సవరించాయి. ప్రైవేటు రంగ బ్యాంకింగ్ దిగ్గజం హెచ్‌డీఎఫ్‌సీ సవరించిన వడ్డీ రేట్లను ఏప్రిల్ 1 నుంచే అమల్లోకి తీసుకురాగా.. ప్రభుత్వరంగ అతిపెద్ద బ్యాంక్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అమృత్ కలశ్ పేరిట అందిస్తున్న స్పెషల్ డిపాజిట్ స్కీమ్‌ను మార్చి 31తో నిలిపివేసింది. 2023 ఏప్రిల్‌లో 400 రోజుల కాలపరిమితితో ఈ డిపాజిట్ స్కీమ్‌ను అందిస్తున్న సంగతి తెలిసిందే.

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మానిటరీ పాలసీ కమిటీ వచ్చేవారం భేటీ కాబోతోంది. 7వ తేదీన ఈ భేటీ ప్రారంభమై 9వ తేదీన నిర్ణయం వెలువడనుంది. రెండు నెలల క్రితం జరిగిన ఎంపీసీ భేటీలో 25 బేసిస్ పాయింట్ల మేర వడ్డీ రేట్లను తగ్గించిన ఆర్‌బీఐ.. వృద్ధికి ఊతం ఇచ్చే ఉద్దేశంతో మరోమారు రెపోరేటును తగ్గించే అవకాశం ఉందన్న అంచనాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ప్రైవేటు రంగ బ్యాంకులైన హెచ్‌డీఎఫ్‌సీ, యెస్ బ్యాంక్, పంజాబ్ అండ్ సింధ్, బంధన్ బ్యాంకులు ఎఫ్‌డీ రేట్లను సవరించాయి.

హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ రెండు ఎంపిక చేసిన కాలవ్యవధులపై ఎఫ్‌డీ రేట్లను తగ్గించింది. 35 నెలల కాలవ్యవధి కలిగిన ఎఫ్‌డీపై 35 బేసిస్ పాయింట్లు, 55 నెలల ఎఫ్‌డీపై 40 బేసిస్ పాయింట్లు మేర కోత పెట్టింది. ఇకపై ఈ రెండు కాల వ్యవధులపై రూ.3 కోట్ల లోపు రిటైల్ డిపాజిట్లపై గరిష్ఠంగా 7 శాతం మాత్రమే వడ్డీ లభించనుంది. సీనియర్ సిటిజన్లకు 50 బేసిస్ పాయింట్లు అదనం. 21 నెలల కాలవ్యవధిపై మాత్రం అత్యధికంగా 7.25 శాతం వడ్డీని అందిస్తోంది.

యెస్ బ్యాంక్ కూడా ఎంపిక చేసిన కాలవ్యవధులపై 0.25 శాతం వడ్డీ రేట్లలో కోత పెట్టింది. 12 నుంచి 24 నెలల మధ్య ఇంతకుముందు 8 శాతం వడ్డీని అందించగా.. ఇకపై 7.75 శాతం మాత్రమే ఆఫర్ చేయనుంది.

పంజాబ్ అండ్ సింధ్ బ్యాంక్ స్పెషల్ ఎఫ్‌డీలపై అందిస్తున్న వడ్డీ రేట్లలో కోత పెట్టి వాటి గడువును ఈ ఏడాది జూన్ 30 వరకు పొడిగించింది. సవరించిన రేట్లు ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వచ్చాయి. 333, 555 రోజుల ఎఫ్‌డీలను నిలిపివేసింది. 444 రోజుల కాలవ్యవధిపై వడ్డీ రేటును 7.30 శాతం నుంచి 7.10 శాతానికిబీ 777 రోజుల కాలవ్యవధిపై 0.75 శాతం వడ్డీని తగ్గించి 6.50 శాతానికిబీ 999 రోజుల కాలవ్యవధి డిపాజిట్లపై 30 బేసిస్ పాయింట్లు కోత పెట్టి 6.35 శాతానికి వడ్డీ రేట్లను పరిమితం చేసింది.

బంధన్ బ్యాంక్ కూడా రూ.3 కోట్లు పైబడిన డిపాజిట్లపై ఏప్రిల్ 3 నుంచి వడ్డీ రేట్లను తగ్గించింది.

## ఆర్‌బీఐ గవర్నర్ మల్హోత్రా సంతకంతో కొత్త రూ.10, రూ.500 నోట్లు



ముంబయి: రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నూతన గవర్నర్ సంజయ్ మల్హోత్రా సంతకంతో కూడిన కొత్త రూ.10, రూ.500 నోట్లు త్వరలో జారీ చేయనున్నారు. మహాత్మ గాంధీ సిరీస్‌లో ప్రస్తుతం అందుబాటులో ఉన్న నోట్ల మాదిరిగానే ఈ నోట్లూ ఉండబోతున్నాయని ఆర్‌బీఐ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపింది. గతంలో జారీ చేసిన రూ.10, రూ.500 నోట్లు చెల్లుబాటు అవుతాయని పేర్కొంది. రూ.100, రూ.200 నోట్లను మల్హోత్రా సంతకంతో జారీ చేస్తున్నట్లు గత నెల ఆర్‌బీఐ ప్రకటించిన సంగతి తెలిసిందే. దానికి కొనసాగింపుగా రూ.10, రూ.500 నోట్లను కూడా కొత్తగా జారీ చేయనున్నారు. సుదీర్ఘకాలంలో పాటు ఆర్‌బీఐ గవర్నర్‌గా పనిచేసిన శక్తికాంత దాస్ పదవీకాలం ముగియడంతో ఆయన స్థానంలో గతేడాది డిసెంబర్‌లో మల్హోత్రా బాధ్యతలు స్వీకరించారు.

## పసిడి, వెండి ధరలు భారీగా పతనం

గతేడాది కాలంగా ఆకాశమే హద్దుగా దూసుకెళ్తున్న బంగారం, వెండి ధరల్లో ఒక్కసారిగా భారీ కుదుపు ఏర్పడుతోంది. అంతర్జాతీయంగా ఔన్సు (31.10 గ్రాముల) మేలిమి బంగారం ధర శుక్రవారం ఒక్కరోజే 80 డాలర్లకు పైగా తగ్గడం, వెండి ధర కూడా కిలోకు ఈ స్థాయిలోనే పతనం కావడంతో.. దేశీయంగా కూడా ఈ లోహాల ధరలు భారీగా దిగి వచ్చాయి. హైదరాబాద్ బులియన్ విపణిలో శుక్రవారం రాత్రి 11 గంటల సమయానికి 10 గ్రాముల మేలిమి (24 క్యారెట్ల) బంగారం ధర రూ.2,400 తగ్గి రూ.91,000 వద్ద ట్రేడ్ అవుతోంది. కిలో వెండి ధర రూ.8,000కు పైగా తగ్గి రూ.89,800 వద్ద ట్రేడ్ అవుతోంది. ఈనెల 1న 10 గ్రాముల మేలిమి బంగారం రూ.94,000 మించగా, ఇప్పుడు రూ.3,000 తగ్గింది. కిలో వెండి ధర రెండు రోజుల్లోనే

## ట్రంప్ టారిఫ్‌లు..
# బిలియనీర్లకు రూ.17లక్షల కోట్ల నష్టం



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్‌ల దెబ్బకు అంతర్జాతీయంగా అనేక ఎక్స్ఛేంజీ మార్కెట్లు కుదేలైన సంగతి తెలిసిందే. అటు అమెరికా మార్కెట్లు కూడా భారీగా పతనమయ్యాయి. ఈ ఎఫెక్ట్ బిలియనీర్లపైనా తీవ్రంగానే పడింది. ప్రపంచవ్యాప్తంగా 500 మంది కుబేరుల మొత్తం సంపద 208 బిలియన్ డాలర్లు కరిగిపోయింది. అంటే భారత కరెన్సీలో దాదాపు రూ.17లక్షల కోట్లకు పైమాటే..! సంపన్నుల సంపద ఈ స్థాయిలో తరగడం గత దశాబ్ద కాలంలో ఇదే తొలిసారి. ట్రంప్‌నకు అత్యంత సన్నిహితుడైన ఎలాన్ మస్క్ ఆస్తి కూడా భారీగా తగ్గడం గమనార్హం.


ఈ జాబితాలో అత్యధికంగా నష్టపోయింది మెటా అధినేత మార్క్ జుకర్‌బర్గ్. ఆయన సంపద ఏకంగా 17.9 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.1.5లక్షల కోట్లు) మేర ఆవిరైంది. జుకర్‌బర్గ్ మొత్తం సంపదలో ఈ నష్టం 9శాతానికి సమానం. ట్రంప్ టారిఫ్‌ల ప్రకటన తర్వాత అమెరికా మార్కెట్లలో మెటా కంపెనీ షేర్లు దాదాపు 8 శాతానికి పైగా పడిపోవడమే ఇందుక్కారణం.

ఇక, అమెజాన్ షేర్లు 9శాతం మేర కుంగాయి. 2022 ఏప్రిల్ తర్వాత ఈ కంపెనీ షేర్లు ఇంత భారీగా తగ్గడం ఇదే తొలిసారి. దీంతో సంస్థ అధినేత జెఫ్ బెజోస్ వ్యక్తిగత నికర సంపద 15.9 బిలియన్ డాలర్లు (దాదాపు రూ.1.3 లక్షల కోట్లు) తరిగిపోయింది. టెస్లా షేర్లు 5.5శాతం మేర తగ్గడంతో ఎలాన్ మస్క్ సంపద 11 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.93వేల కోట్లు) మేర కరిగిపోయింది. డెల్ సీఈఓ మైఖేల్ డెల్ సంపద 9.53 బిలియన్ డాలర్లు (దాదాపు రూ. 81వేల కోట్లు), ఒరాకిల్ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ ల్యారీ ఎలిసన్ ఆస్తి 8.1 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.69వేల కోట్లు) మేర తగ్గింది. ఎన్విడియా సీఈఓ జేసెన్ హువాంగ్‌కు 7.36 బిలియన్ డాలర్లు, గూగుల్ మాజీ సీఈఓ ల్యారీ పేజ్‌కు 4.79 బిలియన్ డాలర్లు, గూగుల్ సహ వ్యవస్థాపకుడు సెర్గీ బ్రిన్‌కు 4.46 బిలియన్ డాలర్ల మేర నష్టం వాటిల్లింది. ఫ్రాన్స్ సంపన్నుడు బెర్నార్డ్ ఆర్నాల్ట్ సంపద 6 బిలియన్ డాలర్లు తరిగిపోయిందని బ్లూమ్‌బర్గ్ బిలియనీర్ ఇండెక్స్ సూచీ వెల్లడించింది.



## దిల్లీతో మ్యాచ్‌కు ధోని సారథ్యం?

చెన్నై: ఐపీఎల్-18లో దిల్లీ క్యాపిటల్స్‌తో శనివారం సొంతగడ్డపై ఆడే మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్‌కు మహేంద్ర సింగ్ ధోని సారథ్యం వహించే అవకాశాలున్నాయి. ఈ విషయాన్ని సీఎస్కే బ్యాటింగ్ కోచ్ మైక్ హసి చూచాయిగా తెలిపాడు. చెన్నై రెగ్యులర్ కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్‌కు రాజస్థాన్ రాయల్స్‌తో మ్యాచ్‌లో గాయం కావడంతో దిల్లీపై అతడు బరిలో దిగడం అనుమానంగా మారింది. "దిల్లీతో మ్యాచ్‌లో రుతురాజ్ ఆడేది లేనిది అతడు కోలుకునేదాన్ని బట్టి ఉంటుంది. నెట్స్‌లో అతడు ఎలా బ్యాటింగ్ చేస్తాడో చూడాలి. ఒకవేళ రుతురాజ్ ఆడకపోతే ఎవరు జట్టును నడిపిస్తారనేది స్పష్టంగా చెప్పలేను. అయితే ఒక 'యువ వికెట్‌కీపర్' అతడి స్థానాన్ని భర్తీ చేయచ్చు" అని హసీ తెలిపాడు. ధోనిని ఉద్దేశించే హసీ 'యువ వికెట్‌కీపర్' అని చమత్కరించి ఉంటాడని అభిమానులు భావిస్తున్నారు.



## షూటింగ్ ప్రపంచకప్.. చైన్‌సింగ్‌కు కాంస్యం

దిల్లీ: ఐఎస్ఎస్ఎఫ్ షూటింగ్ ప్రపంచకప్‌లో భారత షూటర్ చైన్ సింగ్ మెరిశాడు. అర్జెంటీనాలోని బ్యూనస్ ఎయిర్స్‌లో జరుగుతున్న పోటీల్లో అతను 50 మీటర్ల రైఫిల్ 3 పొజిషన్స్‌లో కాంస్యం సాధించాడు. చైన్ సింగ్ 443.7 పాయింట్లతో మూడో స్థానంలో నిలిచాడు. ఇస్త్వాన్ పెని (హంగేరీ-461), టియాన్ జైమింగ్ (చైనా-458.8) వరుసగా స్వర్ణం, రజతం గెలిచారు. 25 మీటర్ల పిస్టల్ విభాగంలో మను బాకర్, సిమ్రన్‌జీత్ కౌర్ ఫైనల్‌కు అర్హత సాధించారు.


## టైటిల్ పోరుకు హితేశ్

దిల్లీ: బ్రెజిల్‌లో జరుగుతున్న ప్రపంచ బాక్సింగ్ కప్‌లో భారత క్రీడాకారుడు హితేశ్ టైటిల్‌కు అడుగు దూరంలో నిలిచాడు. 70 కేజీల విభాగంలో అతడు ఫైనల్‌కు దూసుకెళ్లాడు. గురువారం సెమీఫైనల్లో హితేశ్ 5-0తో మకాన్ ట్రార్ (ఫ్రాన్స్)ను చిత్తు చేశాడు. ఈ పోరులో ఆరంభంలో రక్షణాత్మకంగా ఆడిన హితేశ్.. తర్వాత ప్రత్యర్థిపై పిడిగుద్దులతో విరుచుకుపడ్డాడు. మూడు రౌండ్లలోనూ అదే జోరు ప్రదర్శించి ట్రార్‌ను ఓడించాడు. ఫైనల్లో ఒడెల్ కమారా (ఇంగ్లాండ్)తో హితేశ్ తలపడనున్నాడు. 50 కేజీల్లో జదుమణి సింగ్‌కు చుక్కెదురైంది. సెమీస్‌లో అతడు 2-3తో ఆసియా అండర్-22 ఛాంపియన్ అసిల్‌బెక్ (ఉజ్బెకిస్థాన్) చేతిలో ఓడిపోయాడు. విశాల్ (90 కేజీ), సచిన్ (60 కేజీ) కూడా ఇంటిముఖం పట్టారు. టురాబెక్ (ఉజ్బెకిస్థాన్) చేతిలో విశాల్ 0-5తో ఓడగా.. పావెల్ బ్రాచ్ (పోలెండ్) చేతిలో సచిన్ అంతే తేడాతో పరాజయం పాలయ్యాడు.




# 300 కాదు 16!

**ఐపీఎల్-18 ప్రారంభానికి ముందు సన్‌రైజర్స్ హైదరాబాద్ అంటే 300 స్కోరు గుర్తొచ్చేది. పొట్టి లీగ్‌లో 300 మైలురాయిని అందుకోగల ఏకైక జట్టు సన్‌రైజర్సేనన్న నమ్మకం చాలామందిలో కనిపించింది. కానీ 4 మ్యాచ్‌ల తర్వాత పరిస్థితి తలకిందులైంది. ఇప్పుడు సన్‌రైజర్స్ అంటే '16' స్ఫురిస్తోంది. వరుసగా 3 మ్యాచ్‌ల్లో సన్‌రైజర్స్ రెండో ఇన్నింగ్స్‌లో అటు ఇటుగా 16 ఓవర్లకే ఓటమి పాలవడమే ఇందుకు కారణం!**



కమిన్స్

విధ్వంసానికి మారుపేరు.. దూకుడుకు పర్యాయ పదం అంటూ సన్‌రైజర్స్ గురించి ఇలా ఎన్నెన్నో చెప్పుకున్నారు అభిమానులు. ఈ సీజన్‌లో 300 స్కోరు ఖాయమంటూ అంచనాలు వేసేసుకున్నారు. రాజస్థాన్ రాయల్స్‌తో మొదటి మ్యాచ్‌లోనే 286/6తో ఐపీఎల్ చరిత్రలో అత్యధిక స్కోరు (287)కు ఒక్క పరుగు దూరంలో నిలవడంతో 'సన్‌రైజర్స్.. తగ్గేదేలే' అంటూ అభిమానులు పొంగిపోయారు. అయితే ఒకటి వెనుక మరొకటి.. వరుసగా 3 పరాజయాలు.. హ్యాట్రిక్ ఓటములతో నింగి నుంచి నేలకు దిగింది ఆరెంజ్ ఆర్మీ (%వాత్తీఖఅస్త్రవ-ూతీఎఎ%). అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్, ఇషాన్ కిషన్, నితీశ్‌కుమార్‌రెడ్డి, హెన్రిచ్ క్లాసెన్‌లను ఆహా.. ఓహో అని కీర్తించిన అభిమానులే ఇప్పుడు తూర్పారబడుతున్నారు. 300 సంగతేమో కానీ కనీసం గెలిస్తే చాలనుకునే దుస్థితి వచ్చేసింది. పరిస్థితి ఒక్కసారిగా మారిపోవడానికి సన్‌రైజర్స్ 'అతి దూకుడు' అసలు కారణమన్న అభిప్రాయం వినిపిస్తోంది.



గత సీజన్‌లో వీరవిహారంలో అలరించిన హెడ్, అభిషేక్ జోడీకి అభిమానులు పెట్టుకున్న ముద్దుపేరు.. ట్రావిషేక్! సన్‌రైజర్స్ అసలు బలమే ఆ ఇద్దరు. ప్రతి డెలివరీని సిక్సర్‌గా మలిచేందుకు ప్రయత్నించడం.. ప్రతి ఓవర్‌నూ పవర్‌ప్లే మాదిరిగా ఆడటం 'ట్రావిషేక్' ప్రత్యేకత. నిరుడు 250 పైచిలుకు స్కోర్లు మూడుసార్లు సాధించడం.. ఐపీఎల్ చరిత్రలో అత్యధిక స్కోరు (287) నమోదు చేయడం.. పవర్ ప్లేలో అత్యధిక పరుగులు (125/0) రాబట్టడానికి ఈ జోడీనే ప్రధాన కారణం. కానీ గత మూడు మ్యాచ్‌ల్లో హెడ్, అభిషేక్ తడబడ్డారు. లఖ్‌నవూ, దిల్లీ, కోల్‌కతాతో మ్యాచ్‌ల్లో అభిషేక్ స్కోర్లు వరుసగా 6, 1, 4. హెడ్ 47, 22, 2తో కాస్త మెరుగ్గా కనిపించినా.. ట్రావిషేక్ జోడీ తొలి వికెట్‌కు కలిసికట్టుగా రాబట్టింది 30 పరుగులే. వరుసగా 15, 11, 4 భాగస్వామ్యాలతో సరిపెట్టుకుంది. హెడ్, అభిషేక్‌లకు ఇషాన్ కిషన్ జతకలిస్తే అగ్నికి వాయువు తోడైనట్లేనని అందరూ భావించారు. రాజస్థాన్‌తో మ్యాచ్‌లో అది చూశాం కూడా. ఉప్పల్ స్టేడియంలో ఇషాన్ (%×ంష్ట్రుఅ ఖఱంష్ట్రుఅ%) అజేయ శతక తాండవం అందరికీ గుర్తే. ఆ సెంచరీ తర్వాత ఇషాన్ ప్రదర్శన ఘోరం. వరుసగా 0, 2, 2 స్కోర్లతో ఇషాన్ నిరాశ పరుస్తాడని ఎవరూ ఊహించి ఉండరు. కోల్‌కతా మ్యాచ్‌లో 9 పరుగులకే ఈ ముగ్గురు పెవిలియన్‌కు చేరుకోవడం సన్‌రైజర్స్ ఆత్మవిశ్వాసాన్ని దారుణంగా దెబ్బతీసింది. ఫలితమే 120 పరుగులకే ఆలౌట్. 80 పరుగుల భారీ తేడాతో ఐపీఎల్‌లో అతిపెద్ద పరాజయాన్ని మూటగట్టుకుంది.

అన్నింటికీ దూకుడే సమాధానమన్న సన్‌రైజర్స్ వ్యూహం బెడిసికొడుతోంది. పిచ్.. పరిస్థితులు.. బౌలర్లను చదవకుండా, అర్థం చేసుకోకుండా ఆడటం సన్‌రైజర్స్‌కు మొదటికే మోసం తెచ్చింది. ఫ్లాట్ పిచ్‌పై ప్రతి బంతికి బ్యాట్లు ఝుళిపిస్తే ఫర్వాలేదు. కానీ పిచ్ నుంచి బౌలర్లకు సహకారం లభిస్తున్నప్పుడు.. ప్రత్యర్థి బౌలింగ్ ప్రభావవంతంగా ఉన్నప్పుడు కాస్త జాగ్రత్తగా ఆడడం అవసరం. క్రీజులో కుదురుకున్నాక.. పరిస్థితులపై అవగాహన.. బౌలర్లపై నియంత్రణ వచ్చాక ఎలా ఆడినా చెల్లుతుంది. అలా కాకుండా దూకుడు మంత్రాన్ని మాత్రమే నమ్ముకుంటే గత మూడు మ్యాచ్‌ల ఫలితాలే పునరావృతమవుతాయి. ఇక ఈ టాప్-3 వైఫల్యం మిగతా బ్యాటర్లపైనా ప్రభావం చూపుతోంది. సాధారణంగా నితీశ్, క్లాసెన్ అలవోకగా భారీ షాట్లు ఆడగలరు. టాప్ ఆర్డర్ అందించిన శుభారంభాన్ని భారీ స్కోరుకు తీసుకెళ్లగల సమర్థులు. చివరి 5 ఓవర్లలో విధ్వంసం సృష్టిస్తారు. అయితే అభిషేక్, హెడ్, ఇషాన్ పవర్ ప్లే కంటే ముందే ఔటవుతుండటంతో నితీశ్, క్లాసెన్‌లపై ఒత్తిడి పెరుగుతోంది. గత 3 మ్యాచ్‌ల్లో నితీశ్ (32, 0, 19).. క్లాసెన్ (26, 32, 33) తమ సహజసిద్ధమైన ఆట ఆడలేక.. ఆపద్బాంధవ పాత్రలు పోషించలేక ఒత్తిడిలో కూరుకుపోయారు. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో అట్టడుగున ఉన్న సన్‌రైజర్స్.. ప్లేఆఫ్స్ రేసులో నిలవాలంటే వ్యూహం మార్చుకోవడం తప్పనిసరి. టాప్-3 బ్యాటర్లలో కనీసం ఒక్కరు 15 ఓవర్ల వరకు క్రీజులో ఉండటం తక్షణావసరం. అప్పుడే టాప్, మిడిల్, లోయర్ ఆర్డర్‌లో ఎవరి పని వారు చేయగలరు.

సన్‌రైజర్స్ వైఫల్యాన్ని పూర్తిగా బ్యాటర్ల మీదకి నెట్టేదయం కూడా సముచితం కాదేమో. 250 పైచిలుకు స్కోర్లు సాధించినప్పుడు బౌలర్లపై పెద్దగా ఒత్తిడి ఉండదు. వేగంగా పరుగులు రాబట్టే క్రమంలో ప్రత్యర్థి బ్యాటర్లు వికెట్ పారేసుకునే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. కానీ ఒక మోస్తరు స్కోరును కాపాడుకునే సమయంలోనే బౌలర్లలో నేర్పు తప్పనిసరి. సన్‌రైజర్స్ బౌలర్లలో ఈ నేర్పు కొరవడినట్లు కనిపిస్తుంది. తొలి మ్యాచ్‌లో 287 లక్ష్య ఛేదనలో రాజస్థాన్ 242/6 పరుగులు చేసింది. సన్‌రైజర్స్ నిర్దేశించిన 191 లక్ష్యాన్ని లఖ్‌నవూ 16 ఓవర్లలోనే పూర్తి చేసింది. 164 పరుగుల లక్ష్యాన్ని దిల్లీ 16 ఓవర్లలో ఛేదించింది. సన్‌రైజర్స్ బౌలర్లు ఏమాత్రం ప్రభావం చూపలేదనడానికి ఈ గణాంకాలే నిదర్శనం. 4 మ్యాచ్‌ల్లో ప్రధాన పేసర్లు కమిన్స్ (3 వికెట్లు), షమి (3), హర్షల్ పటేల్ (4) తీసింది 10 వికెట్లే. జీషన్ అన్సారి (4), సిమర్‌జీత్‌సింగ్ (2) ప్రభావమూ అంతంతమాత్రమే.



మిచెల్ మార్ష్ 60

# లఖ్‌నవూ చేతిలో ముంబయి ఓటమి

## మెరిసిన మార్ష్, మార్‌క్రమ్ హార్దిక్, సూర్య శ్రమ వృథా

లఖ్‌నవూ: లఖ్‌నవూ అదరగొట్టింది. ఆల్‌రౌండ్ ప్రదర్శనతో మళ్లీ గెలుపు రుచి చూసింది. శుక్రవారం ఆ జట్టు 12 పరుగుల తేడాతో ముంబయిని ఓడించింది. మొదట బ్యాటింగ్ చేసిన లఖ్‌నవూ 8 వికెట్లకు 203 పరుగులు చేసింది. మిచెల్ మార్ష్ (60బీ 31 బంతుల్లో 9ఐ4, 2ఐ6), మార్‌క్రమ్ (53బీ 38 బంతుల్లో 2ఐ4, 4ఐ6) సత్తా చాటారు. హార్దిక్ పాండ్య (5/36) బంతితో మెరిశాడు. ఛేదనలో ముంబయి 5 వికెట్లకు 191 పరుగులే చేయగలిగింది. సూర్యకుమార్ యాదవ్ (67బీ 43 బంతుల్లో 9ఐ4, 1ఐ6), నమన్ ధీర్ (46బీ 24 బంతుల్లో 4ఐ4, 3ఐ6) పోరాటం ఫలితాన్ని ఇవ్వలేదు. నెట్స్‌లో సాధన చేస్తూ గాయపడడంతో ఈ మ్యాచ్‌లో రోహిత్‌శర్మ ఆడలేదు.

**వాళ్లిద్దరూ రాణించినా..:** భారీ ఛేదనలో ఆరంభంలోనే ముంబయికి ఎదురుదెబ్బ తగలింది. రోహిత్ స్థానంలో ఓపెనర్‌గా వచ్చిన విల్ జాక్స్ (5)తో పాటు గత మ్యాచ్‌లో అర్ధసెంచరీ చేసిన రికిల్‌టన్ (10) స్వల్ప స్కోర్లకే వెనుదిరిగారు. వికెట్లు పడి జట్టు ఒత్తిడిలో ఉన్నా కూడా.. నమన్ ధీర్ చెలరేగాడు. ఆకాశ్‌దీప్ వేసిన ఇన్నింగ్స్ నాలుగో ఓవర్లో వరుసగా రెండు సిక్స్‌లు, రెండు ఫోర్లు బాదేశాడు. దీంతో పవర్‌ప్లే ఆఖరికి ముంబయి 64/2తో కోలుకుంది. మరోవైపు సూర్యకుమార్ కూడా జోరు అందుకోవడంతో స్కోరు పరుగులెత్తింది. దూకుడు మీదున్న నమన్‌ను దిగ్వేష్ ఔట్ చేసి ప్రత్యర్థిని దెబ్బ కొట్టాడు. కానీ సూర్యకుమార్ పరుగుల వేట సాగించాడు. దీంతో 11 ఓవర్లకు 111/3తో ముంబయి లక్ష్యం దిశగా అడుగులు వేసింది. కానీ సమీకరణం (54 బంతుల్లో 93) అంత తేలిగ్గా కనిపించలేదు. స్పిన్నర్లు దిగ్వేష్, బిష్ణోయ్ కట్టుదిట్టంగా బంతులు వేయడంతో ముంబయి ఒత్తిడిలో పడింది. ఒక దశలో రెండు ఓవర్ల వరకు ఒక్క ఫోర్ రాలేదు. సూర్యకుమార్ అడపాదడపా షాట్లు కొట్టినా.. ఇంకోవైపు తిలక్‌వర్మ ధాటిగా ఆడకపోవడంతో ముంబయి సాధించాల్సిన రన్‌రేట్ పెరిగిపోయింది. ఒత్తిడిలో సూర్య ఔటైపోగా.. షాట్లు ఆడలేక తిలక్ రిటైర్డ్ ఔట్‌గా వెనుదిరిగాడు. అవేష్‌ఖాన్ వేసిన చివరి ఓవర్లో ముంబయికి 22 పరుగులు అవసరమయ్యాయి. తొలి బంతిని హార్దిక్ (28 నాటౌట్‌బీ 16 బంతుల్లో 2ఐ4, 1ఐ6) సిక్సర్‌గా



మలచడంతో అద్భుతమేమైనా జరుగుతుందా అని ఆ జట్టు అభిమానులు ఆశించారు. కానీ అవేష్ కట్టుదిట్టంగా బంతులు వేసి.. హార్దిక్‌ను నిలువరించి లఖ్‌నవూను గెలిపించాడు.

**మార్ష్, మార్‌క్రమ్ దూకుడు:** అంతకుముందు లఖ్‌నవూకు ఇన్నింగ్స్‌లో మిచెల్ మార్ష్, మార్‌క్రమ్ ఆటే హైలైట్. మొదట మిచెల్, మధ్యలో మార్‌క్రమ్ సత్తా చాటితే.. మిల్లర్, బదోని మెరుపులు ఈ జట్టుకు భారీ స్కోరు అందించాయి. అయితే హార్దిక్ కీలక సమయాల్లో వికెట్లు పడగొట్టి లఖ్‌నవూ ఇంకా ఎక్కువ స్కోరు చేయకుండా అడ్డుకట్ట వేశాడు. లఖ్‌నవూ ఇన్నింగ్స్ మొదలైనప్పటి మార్ష్ చెలరేగాడు. బౌల్ట్ వేసిన ఫుల్ లెంగ్త్ బంతిని లాంగ్ ఆఫ్ మీదుగా అద్భుతమైన సిక్స్‌గా మలిచాడు. ఆపై అశ్వని కుమార్ బౌలింగ్‌లో మూడు ఫోర్లు, సిక్స్‌తో 23 పరుగులు రాబట్టాడు. ఈ క్రమంలోనే మార్ష్ కేవలం 27 బంతుల్లోనే అర్ధసెంచరీ అందుకున్నాడు. అప్పటికి నాన్‌స్ట్రైకర్ మార్‌క్రమ్ (6 బంతుల్లో 7 పరుగులు) రెండంకెల స్కోరు కూడా చేయకపోవడం విశేషం. ప్రమాదకరంగా మారుతున్న మార్ష్‌ను విఘ్నేశ్ తన బౌలింగ్‌లోనే క్యాచ్‌తో పెవిలియన్ చేర్చి ముంబయికి బ్రేక్ ఇచ్చాడు. పూరన్ (12) ఎక్కువసేపు నిలవలేదు. కానీ మార్‌క్రమ్ దూకుడుగా ఆడాడు. భారీ షాట్లు ఆడి స్కోరు వేగం తగ్గకుండా చూశాడు. అయితే మరోవైపు వైవిధ్యమైన బంతులతో అదరగొట్టిన హార్దిక్ పాండ్య ఎల్ఎస్‌జీని దెబ్బ తీశాడు. ఈ సీజన్లో వరుసగా విఫలమవుతున్న కెప్టెన్ రిషబ్ పంత్ (2బీ 6 బంతుల్లో) హార్దిక్ ఓ స్లో డెలివరీతో బుట్టలో వేశాడు. ఈ స్థితిలో బదోని (30బీ 19 బంతుల్లో 4ఐ4)తో కలిసి మార్‌క్రమ్ పరుగుల వేట సాగించాడు. అర్ధసెంచరీ చేసిన మార్‌క్రమ్‌ను హార్దిక్ ఔట్ చేసినా.. చివర్లో డేవిడ్ మిల్లర్ (27బీ 14 బంతుల్లో 3ఐ4, 1ఐ6) దూకుడుగా ఆడడంతో లఖ్‌నవూ స్కోరు 200 దాటింది.

# డిపోర్టేషన్ ఆపరేషన్..
# అమెరికా నుంచి 682 మంది స్వదేశానికి



అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి డొనాల్డ్ ట్రంప్.. అక్రమ వలసదారుల కట్టడికి కఠిన చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా సరైన పత్రాలు లేకుండా అక్రమంగా తమ దేశంలోకి వచ్చిన, నివసిస్తోన్న వారిని స్వదేశాలకు పంపిస్తున్నారు. అలా జనవరి నుంచి 682 మంది భారతీయులు బహిష్కరణకు గురయ్యారు. ఈ విషయాన్ని శుక్రవారం భారత విదేశాంగశాఖ సహాయ మంత్రి కీర్తివర్ధన్ సింగ్ పార్లమెంట్‌లో వెల్లడించారు. బహిష్కరణ ముప్పు పొంచి ఉన్న, సరైన పత్రాలు లేక న్యాయపరమైన చిక్కులు ఎదుర్కొంటున్న భారతీయులకు మద్దతుగా తీసుకుంటున్న చర్యలను ప్రస్తావించారు.

"ఈ బహిష్కరణకు గురైన వారిలో చాలామంది చట్టవిరుద్ధంగా అమెరికాలోకి ప్రవేశించడానికి ప్రయత్నించారు. కానీ వారిని అమెరికా సరిహద్దులోనే అరెస్టు చేసి, వెరిఫికేషన్ తర్వాత భారత్‌కు తిరిగి పంపారు. అయితే దీనివల్ల అక్కడ నుంచి వచ్చే రెమిటెన్స్ (విదేశాల నుంచి భారతీయులు పంపే డబ్బులు) పైఎలాంటి ప్రభావం ఉండదు" అని మంత్రి వెల్లడించారు. అక్రమ వలసలకు కారణమవుతోన్న ఏజెంట్లు, మానవ అక్రమ రవాణా సిండికేట్లపై దర్యాప్తులు కొనసాగుతున్నాయని మంత్రి తెలిపారు. డంకీ మార్గాల ద్వారా ఈ వలసలు చోటు చేసుకుంటున్నాయి. విదేశాలకు అక్రమంగా వెళ్లేందుకు అనుసరించే మార్గాన్నే 'డంకీ' రూట్‌గా వ్యవహరిస్తుంటారు. ఇది పంజాబీ వాడుక భాష నుంచి వచ్చింది. అంటే ఎటువంటి ప్రణాళిక లేకుండా ఒకచోట నుంచి మరో చోటుకు వెళ్లడం. నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి, షిప్ కంటైనర్లు, వాహనాల్లో రహస్య కంపార్టుమెంట్లలో దేశ సరిహద్దులు దాటిస్తారు. ఇందుకోసం భారీ మొత్తంలో ఏజెంట్లు డబ్బులు వసూలు చేస్తారు. ప్రమాదకర పరిస్థితుల్లో అంతర్జాతీయ సరిహద్దులు దాటించుకుంటూ చట్టవిరుద్ధంగా ఓ దేశంలోకి పంపించేందుకు ప్రయత్నాలు చేస్తారు.

## 40 గంటలుగా ఎయిర్‌పోర్టులోనే..
## ఒకటే టాయిలెట్

లండన్ నుంచి ముంబయికి రావాల్సిన విమానం తుర్కియేలో అత్యవసరంగా ల్యాండ్ అయిన సంగతి తెలిసిందే. దాదాపు 40 గంటలుగా ప్రయాణికులు ఎయిర్‌పోర్ట్‌లోనే చిక్కుకుపోయారు. విమానాశ్రయం ఓ మారుమూల ప్రాంతంలో ఉండటంతో ప్రయాణికులు సరైన సదుపాయాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ఈనెల 2న లండన్ నుంచి వర్జిన్ అట్లాంటిక్ విమానం ముంబయికి బయలుదేరింది . మొత్తం 250 మందికి పైగా ప్రయాణికులు ఉన్నారు. అందులో 200 మందికి పైగా భారతీయులు ఉన్నట్లు తెలుస్తోంది. మెడికల్ ఎమర్జెన్సీ కారణంగా తుర్కియేలోని మారుమూల ప్రాంతంలోని దియార్‌బకిర్ ఎయిర్‌పోర్టులో ల్యాండ్ అయింది. అయితే ల్యాండ్ అయిన తర్వాత విమానంలో సాంకేతిక సమస్య తలెత్తింది. దాంతో దాదాపు 40 గంటలుగా ప్రయాణికులు అక్కడే చిక్కుకుపోయారు. ఎయిర్‌పోర్టులో సరైన సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నామని ప్రయాణికులు ఎక్స్ వేదికగా తమ ఆవేదనను పంచుకుంటున్నారు. ఇన్ని గంటలు గడుస్తున్నా ఎయిర్‌లైన్ ప్రతినిధులెవరూ తమను సంప్రదించలేదని వారిలో ఒకరు పేర్కొన్నారు. అందరికీ సరిపడా ఆహార ప్యాకెట్‌లు ఇక్కడి సిబ్బంది అందించలేకపోతున్నారని వాపోయారు. ఒక్క టాయిలెట్ రూమ్ మాత్రమే ఉందని, సెల్‌ఫోన్ ఛార్జింగ్ పాయింట్లు కూడా లేవని ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. చిన్నారులు, గర్భిణులు, వృద్ధులు ఇబ్బంది పడుతున్నారన్నారు. త్వరగా ప్రత్యామ్నాయ విమానం ఏర్పాటుచేసి.. తమను ముంబయికి తరలించాలని వేడుకుంటున్నారు.

## నేపాల్‌లో స్వల్ప భూకంపం..
## ఉత్తర భారత్‌లోనూ ప్రకంపనలు

నేపాల్‌లో స్వల్ప భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేల్‌పై 5.0 తీవ్రతగా నమోదైంది. గరా?కోట్‌కు మూడు కి.మీ దూరంలో, 20కి.మీ లోతులో భూకంప కేంద్రం ఉన్నట్లు సమాచారం. శుక్రవారం సాయంత్రం 7.52 గంటల సమయంలో ఇది రికార్డయినట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ వెల్లడించింది. ఇటు ఉత్తర భారత్‌నూ ఇవి తాకినట్లు తెలిసింది. ఉత్తరాఖండ్, ఉత్తర్‌ప్రదేశ్‌లలో పలు చోట్ల భూప్రకంపనలు చోటుచేసుకున్నట్లు సమాచారం.

## మా మౌనాన్ని
## బలహీనతగా చూడొద్దు: ఒమర్ అబ్దుల్లా

శ్రీనగర్: ఒమర్ అబ్దుల్లా నేతృత్వంలోని నేషనల్ కాన్ఫరెన్స్ ప్రభుత్వం జమ్మూ కశ్మీర్ అసెంబ్లీలో రెండు తీర్మానాలను ఆమోదించింది. వాటిలో ఒకటి ఇక్కడి ప్రజల తీర్పును కేంద్రం గౌరవించాలని కోరగా.. పార్లమెంటులో వక్ఫ్ (సవరణ) బిల్లును ఆమోదించడాన్ని ఖండిస్తూ మరో తీర్మానాన్ని ప్రవేశపెట్టింది. ఈ సందర్భంగా ఎల్‌జీ ఆదేశాల మేరకు ఇటీవల జమ్మూకశ్మీర్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్‌కు చెందిన 48 మంది అధికారులను బదిలీ చేయడాన్ని సీఎం ఒమర్ అబ్దుల్లా ఖండించారు. తమ మౌనాన్ని బలహీనతగా తీసుకోవద్దని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. తాము రాజ్ భవన్, కేంద్రంతో స్నేహపూర్వక సంబంధాలను కోరుకుంటున్నామని తెలిపారు. అయితే.. ఎల్జీ తమ ప్రభుత్వానికి వ్యతిరేకంగా చర్యలు తీసుకుంటున్నారని ఆరోపించారు. వక్ఫ్ (సవరణ) బిల్లు ముస్లింలకు వ్యతిరేకంగా తీసుకువచ్చారని తాము నమ్ముతున్నామని.. అందుకే దాని అమలును ఖండిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ముస్లింల హక్కులను కాలరాసే చర్యలకు ఎప్పటికీ మద్దతివ్వమని స్పష్టం చేశారు. జమ్మూకశ్మీర్ రాష్ట్ర హోదా పునరుద్ధరణలో జాప్యంపై కూడా ఒమర్ అబ్దుల్లా ప్రభుత్వం అసంతృప్తితో ఉంది.

## కొనసాగుతున్న అనంత్ పాదయాత్ర

ద్వారక: రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ చిన్నకుమారుడైన అనంత్ అంబానీ (29) గుజరాత్‌లోని తమ పూర్వీకుల స్వస్థలం జామ్‌నగర్ నుంచి శ్రీకృష్ణుడు వెలసిన దివ్యక్షేత్రమైన ద్వారకకు చేపట్టిన పాదయాత్ర కొనసాగుతోంది. 170 కిలోమీటర్ల ఈ పాదయాత్రను మార్చి 29న ప్రారంభించిన అనంత్ రోజుకు 20 కి.మీ.ల చొప్పున నడుస్తున్నారు. నిత్యం రాత్రివేళ ఏడు గంటల చొప్పున నడుస్తూ మార్గమధ్యంలో ఎదురయ్యే ప్రజలతో మమేకం అవుతున్నారు. తన 30వ పుట్టినరోజుకు రెండు రోజులు ముందుగా ఏప్రిల్ 8న ఆయన ద్వారకకు చేరుకుంటారు. ఈ యాత్రలో కొందరు స్థానికులు సైతం అనంత్‌కు సంఘీభావంగా వెంట నడుస్తున్నారు. మరికొందరు ఆయనకు ఎదురుగా వచ్చి ఫొటోలు తీసుకొంటున్నారు. హనుమాన్ చాలీసా, సుందరకాండ, దేవీ స్తోత్రాలను వల్లె వేస్తూ ఈ ఆధ్యాత్మిక పాదయాత్రలో అనంత్ ముందుకు సాగుతున్నారు.



# మోదీ-యూనస్ భేటీలో హసీనా అప్పగింత చర్చకు వచ్చిందా..? కేంద్రం ఏమన్నదంటే?

బిమ్‌స్టెక్ సదస్సులో భాగంగా థాయ్‌లాండ్‌లో భారత ప్రధాని నరేంద్రమోదీతో బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రధాన సలహాదారు మహమ్మద్ యూనస్ భేటీ అయ్యారు. ఆ సందర్భంగా బంగ్లా మాజీ ప్రధాని షేక్ హసీనా అప్పగింత గురించి ప్రస్తావన వచ్చిందా..? అని విదేశాంగశాఖను మీడియా ప్రశ్నించింది. "షేక్ హసీనా విషయమై భారత్‌కు బంగ్లాదేశ్ అధికారిక అభ్యర్థన చేసింది. అయితే ఈ అంశంపై ఇప్పుడు ఇంతకుమించి మాట్లాడటం సరైందికాదు" అని విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రి వెల్లడించారు. అలాగే అక్రమ వలసలు, మైనార్టీలపై దాడుల అంశం వారిద్దరి మధ్య చర్చకు వచ్చింది.



బంగ్లాదేశ్‌లో మైనార్టీల భద్రతపై ఆందోళనను ప్రధాని మోదీ.. యూనస్ దృష్టికి తీసుకెళ్లారని మిస్రి చెప్పారు. గత ఏడాది ఆగస్టులో బంగ్లా తాత్కాలిక సారథ్య బాధ్యతలను యూనస్ తీసుకున్న సంగతి తెలిసిందే. అయితే అప్పటి నుంచి ఇరు దేశాల మధ్య సంబంధాలు ఒత్తిడికి గురవుతున్నాయి. మరోపక్క చైనా, పాకిస్థాన్‌తో ఢాకా దగ్గరవుతోంది. ఈ తరుణంలో ఇరువురి నేతల మధ్య భేటీ జరగడం ప్రాధాన్యం సంతరించుకుంది.

పదహారేళ్లపాటు కొనసాగిన షేక్ హసీనా ప్రభుత్వం గతేడాది ఆగస్టులో జరిగిన ఉద్యమం కారణంగా పతనమైంది. దీంతో పదవీచ్యుతురాలైన ఆమె.. స్వదేశాన్ని వీడి భారత్‌కు వచ్చి ఓ రహస్య ప్రాంతంలో నివసిస్తున్నారు. ఆ తర్వాత స్వదేశంలో ఆమెపై అనేక కేసులు నమోదయ్యాయి. అరెస్టు వారెంట్లు కూడా జారీ అయ్యాయి. ఈ క్రమంలోనే హసీనాను తమకు అప్పగించాలంటూ దౌత్యకార్యాలయం నుంచి లేఖ అందింది. అభ్యర్థనపై భారత్ నుంచి ఎలాంటి అధికారిక స్పందన రాలేదని ఇటీవల యూనస్ వెల్లడించారు. ఆమెను తిరిగి రప్పించేందుకు అవసరమైతే అంతర్జాతీయ మద్దతు కోరతామని గతంలో వ్యాఖ్యలు చేశారు.



# చైనా కూడా తగ్గేదే లేదు
## అమెరికాపై 34శాతం సుంకాలు

అమెరికా మొదలుపెట్టిన వాణిజ్య యుద్ధంలో తాము ఏమాత్రం తగ్గేదే లేదని చైనా బలమైన సంకేతాలు పంపింది. తాజాగా వాషింగ్టన్ నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై 34శాతం టారిఫ్‌లను విధిస్తున్నట్లు ప్రకటించింది. అమెరికా నుంచి దిగుమతి అయ్యే అన్ని రకాల వస్తువులపై ఇది వర్తిస్తుందని ది స్టేట్ కౌన్సిల్ ఆఫ్ టారిఫ్ కమిషన్ వెల్లడించింది. ఏప్రిల్ 10వ తేదీ ఇది అమల్లోకి రానున్నట్లు చెప్పింది. వాషింగ్టన్ చర్యలు అంతర్జాతీయ వాణిజ్య నిబంధనలకు విరుద్ధమని ఆరోపించింది. ఏకపక్షంగా ఆర్థిక బెదిరింపులకు పాల్పడుతోందని వెల్లడించింది.

"చైనాలోని టారిఫ్ చట్టం, కస్టమ్స్ చట్టం, విదేశీ వ్యాపార చట్టం, అంతర్జాతీయ వాణిజ్య నిబంధనల ప్రకారం స్టేట్ కౌన్సిల్ ఆమోదంతో అమెరికా నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై ఏప్రిల్ 10 మొదలు అదనపు సుంకాలు విధిస్తున్నాం" అని ది స్టేట్ కౌన్సిల్ ఆఫ్ టారిఫ్ కమిషన్ వెల్లడించింది.

ఈ కొత్త నిర్ణయంతో ప్రస్తుతం అమెరికా నుంచి దిగుమతులపై ఉన్న పన్నులకు అదనంగా ఈ టారిఫ్‌లు కూడా విధించనున్నారు. కానీ, ఇప్పటికే అమల్లో ఉన్న పన్ను, ఇతర మినహాయింపు పాలసీలు కూడా కొనసాగనున్నాయి. మార్గం మధ్యలో ఉన్న సరకులు మే 13లోపు చేరుకొంటే.. వాటికి మాత్రం మినహాయింపు లభించనుంది. నిన్న ట్రంప్ 34శాతం అదనపు సుంకాలను విధించడంపై బీజింగ్ తీవ్రంగా స్పందించింది. తాము తగిన విధంగా ప్రతిస్పందిస్తామని పేర్కొంది. చైనా నుంచి అమెరికాకు ఏటా సుమారు 438 బిలియన్ డాలర్ల వస్తువులు ఎగుమతి అవుతుంటాయి.

ఇక అమెరికాతో వాణిజ్య చర్చలపై చైనా స్పందిస్తూ.. తాము వాణిజ్య ఆందోళనలపై వాషింగ్టన్‌తో టచ్‌లో ఉన్నామని చెప్పారు. సమ హోదాలో చర్చల ద్వారా సమస్యలు పరిష్కరించుకొంటామని బీజింగ్ వెల్లడించింది.

"చైనా సహా పలు దేశాలపై అమెరికా పరస్పర సుంకాలను విధించింది. ఇది ప్రపంచ వాణిజ్య సంస్థ నిబంధనలకు పూర్తిగా విరుద్ధం. అంతేకాదు.. నిబంధనల ఆధారంగా పనిచేసే బహుళపక్ష వాణిజ్య వ్యవస్థను పట్టించుకోలేదు. మా ప్రయోజనాలను రక్షించుకొనేందుకు స్పందించే హక్కు మాకుంది" అని చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి పేర్కొన్నారు.

ఆసియాన్, ఐరోపా సమాఖ్యల తర్వాత అత్యధికంగా చైనా వస్తువులు అమెరికాకే ఎగుమతి అవుతున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. 2024లో అమెరికా-చైనాల మొత్తం వాణిజ్యం విలువ 582.4 బిలియన్ డాలర్లు. అమెరికా నుంచి చైనా దిగుమతి చేసుకొనే వస్తువుల విలువ 143.5 బిలియన్ డాలర్లుగా ఉంది.


### స్టాలిన్ సర్కారుకు షాక్..
## నీట్ వ్యతిరేక బిల్లును తిరస్కరించిన రాష్ట్రపతి




చెన్నై: వైద్య విద్యలో ప్రవేశాల కోసం నిర్వహించే నీట్ పరీక్ష నుంచి తమిళనాడు నుంచి మినహాయించాలని గత కొన్నేళ్లుగా రాష్ట్రం డిమాండ్ చేస్తోన్న సంగతి తెలిసిందే. దీనిపై కేంద్రం, డీఎంకే ప్రభుత్వం మధ్య వివాదం కొనసాగుతోంది. ఈ పరిణామాల వేళ స్టాలిన్ సర్కారుకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. తమిళనాడు పంపిన నీట్ వ్యతిరేక బిల్లును రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము తిరస్కరించారు. ఈ విషయాన్ని సీఎం స్టాలిన్ రాష్ట్ర శాసనసభలో వెల్లడించారు.

"ఈ అంశంపై తమిళనాడు సర్కారు అన్ని వివరణలు ఇచ్చినప్పటికీ.. నీట్ నుంచి మన రాష్ట్రాన్ని మినహాయించేందుకు కేంద్రం తిరస్కరిస్తోంది. ఇది దక్షిణాది రాష్ట్రాన్ని అవమానించడమే. అయితే, వారు (కేంద్రం) మన అభ్యర్థనను తిరస్కరించొచ్చు కానీ.. మన పోరాటాన్ని ఆపలేరు. ఈ నిర్ణయాన్ని సవాల్ చేసేందుకు న్యాయపరమైన మార్గాలను అన్వేషిస్తాం. న్యాయ నిపుణులను సంప్రదిస్తాం" అని స్టాలిన్ అసెంబ్లీలో తెలిపారు. దీనిపై సమగ్రంగా చర్చించేందుకు ఏప్రిల్ 9న అఖిలపక్ష సమావేశానికి పిలుపునిచ్చారు. నీట్ పరీక్ష కారణంగా తమిళనాడులో విద్యార్థుల ఆత్మహత్యలు పెరుగుతున్నాయని రాష్ట్ర ప్రభుత్వం ఆందోళన వ్యక్తంచేస్తోంది. ఎంబీబీఎస్, బీడీఎస్ కోర్సుల్లో ప్రవేశాల కోసం జాతీయస్థాయిలో నిర్వహించే అర్హత పరీక్ష నీట్ పరిధి నుంచి తమిళనాడును శాశ్వతంగా మినహాయించాలంటూ అక్కడి ప్రభుత్వం ఓ బిల్లును తీసుకొచ్చింది. దీని ప్రకారం.. 12వ తరగతి మార్కుల ఆధారంగా విద్యార్థులకు వైద్య విద్య కోర్సుల్లో ప్రవేశాలు కల్పించాలని నిర్ణయించారు. ఈ బిల్లును ఇప్పటికే 2021, 2022లో రెండుసార్లు తమిళనాడు అసెంబ్లీ ఆమోదించింది. అనంతరం గవర్నర్‌కు పంపగా.. పలుమార్లు తిరస్కరణకు గురైంది. దీంతో బిల్లులో కొన్ని మార్పులు చేసి రాష్ట్రపతి ఆమోదం కోసం పంపించారు.

ఇప్పటికే హిందీ వివాదం, డీలిమిటేషన్ వంటి అంశాలపై కేంద్రం, తమిళనాడు సర్కారు మధ్య వివాదం కొనసాగుతోంది. తాజాగా నీట్ బిల్లును తిరస్కరించడంతో ఇది మరింత ముదిరేలా కన్పిస్తోంది. వచ్చే ఏడాది తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈ పరిణామాలు ప్రాధాన్యం సంతరించుకుంటున్నాయి.



# 'కూలీ' విడుదల ఖరారు

'కూలీ' చిత్రంతో సినీప్రియుల్ని అలరించేందుకు సిద్ధమవుతున్నారు రజనీకాంత్. ఆయన కథానాయకుడిగా నటిస్తున్న ఈ పాన్ ఇండియా సినిమాని లోకేశ్ కనగరాజ్ తెరకెక్కిస్తున్నారు. కళానిధి మారన్ నిర్మాత. నాగార్జున, ఆమిర్‌ఖాన్, ఉపేంద్ర, శ్రుతిహాసన్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమా ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ విషయాన్ని చిత్ర బృందం శుక్రవారం ప్రకటించింది. ఈ మేరకు ఓ కొత్త పోస్టర్‌ను నెట్టింట పంచుకుంది. అందులో రజనీ మాస్‌లుక్‌లో విజిల్ వేస్తూ కనిపించారు. బంగారం స్మగ్లింగ్ అంశంతో ముడిపడి ఉన్న యాక్షన్ థ్రిల్లర్ ఇది. రజనీ మునుపెన్నడూ చేయని శక్తిమంతమైన పాత్రలో కనువిందు చేయనున్నారు. ఇందులో పూజా హెగ్డే ఓ ప్రత్యేక గీతంలో ఆడిపాడింది. ఈ చిత్రానికి అనిరుధ్ సంగీత దర్శకుడిగా వ్యవహరిస్తున్నారు.




# ఈ మ్యాడ్‌నెస్ ఇలాగే కొనసాగనివ్వండి: ఎన్టీఆర్

ఈ వేసవికి ప్రేక్షకులకు వినోదాల విందుని అందిస్తూ, సంచలన విజయం సాధిస్తున్న చిత్రం 'మ్యాడ్ స్క్వేర్'. బ్లాక్ బస్టర్ చిత్రం 'మ్యాడ్'కి సీక్వెల్‌గా రూపొందిన ఈ 'మ్యాడ్ స్క్వేర్'లో నార్నె నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్ ప్రధాన పాత్రలు పోషించారు. కళ్యాణ్ శంకర్ దర్శకత్వం వహించారు. శ్రీకర స్టూడియోస్ తో కలిసి సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై హారిక సూర్యదేవర, సాయి సౌజన్య నిర్మించారు. సూర్యదేవర నాగవంశీ సమర్ప కులు. భీమ్స్ సిసిరోలియో పాటలను స్వర పరచగా, తమన్ నేపథ్య సంగీతం అందించారు. థియేటర్లలో నవ్వుల జల్లు కురిపిస్తున్న ఈ చిత్రం విజయోత్సవ వేడుక నిర్వహించారు. ఈ వేడుకకు మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్, ప్రముఖ దర్శకులు త్రివిక్రమ్ శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అభిమానుల కోలాహలం నడుమ ఘనంగా జరిగిన ఈ వేడుకలో చిత్ర బృందం పాల్గొని తమ సంతోషాన్ని పంచుకుంది. ఎన్టీఆర్ మాట్లాడుతూ... "ఈ మ్యాడ్ నెస్ ఇలాగే కొనసాగిస్తూ... ఈ టీమ్ మొత్తం మరిన్ని విజయాలు సాధించాలి" అన్నారు!!

# చంద్రుడిపై అవతార్ యుద్ధం

ప్రపంచ సినీ ప్రేక్షకుల మెప్పు పొందిన హాలీవుడ్ చిత్రం 'అవతార్'. ఇప్పటికే విడుదలైన రెండు భాగాలు బాక్సాపీసు దగ్గర ఘన విజయం అందుకున్నాయి. త్వరలో మూడో భాగం 'అవతార్: ది ఫైర్ అండ్ యాష్' ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా ప్రేక్షకులను సంభ్రమాశ్చర్యాలకు గురిచేస్తుందని దర్శకుడు జేమ్స్ కామెరూన్ చెప్పారు. ఓ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఆయన 'అవతార్ 3' విశేషాలను మీడియాతో పంచుకున్నారు. మూడో భాగంలో కథానాయకుడు జేక్, ఆయన కుటుంబం కొత్త ప్రతినాయకులతో పోరాడతారని చెప్పారు. గతంలో పండోరా గ్రహంపైన, సముద్రంలో వారు చేసిన పోరాటాలు ప్రేక్షకులను మెప్పించగా, ఈ సారి చంద్రుడిపై జరిగే యుద్ధాన్ని చూపించబోతున్నామన్నారు. ఈ సిరీసలోని గత చిత్రాలతో పోల్చితే మూడో భాగం ప్రేక్షకలను అమితంగా అలరిస్తుందని తెలిపారు. డిసెంబర్ 19న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది.





# 'తుంబాడ్' దర్శకుడితో శ్రద్ధ?

గతేడాది 'స్త్రీ 2' చిత్రంతో బాలీవుడ్ బాక్సాఫీసు వద్ద రికార్డు సృష్టించింది కథానాయిక శ్రద్ధా కపూర్. ఈ సినిమా విజయంతో ప్రస్తుతం ఆమెకు అవకాశాలు వరుస కడుతున్నాయి. ఈ నేపథ్యంలోనే శ్రద్ధ మరో హారర్ చిత్రానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. 'తుంబాడ్'తో మంచి గుర్తింపు తెచ్చుకున్న రాహి అనిల్ బార్వే తెరకెక్కిస్తున్న ఓ చిత్రంలో ఆమె ప్రధాన పాత్రలో నటిస్తున్నట్లు సమాచారం. "కొన్ని రోజులుగా శ్రద్ధ నిర్మాత ఏక్తాకపూర్‌తో తన రాబోయే చిత్రం కోసం చర్చలు చేస్తోంది. ఈ నేపథ్యంలోనే అనిల్ బార్వే చెప్పిన కథకు పచ్చజెండా ఊపిందామె. ఇంకా పేరు ఖరారు కానీ ఈ చిత్రాన్ని 'స్త్రీ' చిత్రాల కన్నా భారీ స్థాయిలో తీర్చిదిద్దుతున్నారు. ఈ ఏడాది ద్వితీయార్థంలో దీన్ని పట్టాలెక్కించడానికి సన్నాహాలు చేస్తున్నార"ని శ్రద్ధ సన్నిహిత వర్గాలు తెలిపాయి.

# ఆరు నెలలు ఆలస్యంగా ఇడ్లీ కొట్టు



కథానాయకుడు ధనుష్ ప్రధాన పాత్రలో నటిస్తూ స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిస్తున్న చిత్రం 'ఇడ్లీ కడై' (ఇడ్లీ కొట్టు). నిత్యా మేనన్ కథానాయిక. గ్రామీణ నేపథ్యంలో రూపొందుతున్న ఈ చిత్రాన్ని డాన్ పిక్చర్స్ సంస్థ నిర్మిస్తోంది. ఈ సినిమా ఏప్రిల్ 10న విడుదల కానున్నట్లు చిత్రబృందం ప్రకటించిన సంగతి తెలిసిందే. కానీ కొన్ని అనివార్య కారణాల వల్ల ఈ సినిమా అక్టోబరు 1న ప్రేక్షకుల ముందుకు రానుందని తెలుపుతూ సామాజిక మాధ్యమాల వేదికగా ఓ పోస్టును పంచుకున్నారు ధనుష్. ప్రస్తుతం శరవేగంగా చిత్రీకరణ చేసుకుంటున్న ఈ సినిమాలో ప్రకాశ్ రాజ్, శాలినీ పాండే, అరుణ్ విజయ్, సముద్ర ఖని తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ప్రస్తుతం ధనుష్ జాబితాలో 'కుబేర', 'తేరే ఇష్క్ మే' తదితర చిత్రాలున్నాయి.

# బయోపిక్లో అవకాశం దక్కించుకున్న శివానీ రాజశేఖర్



రాజశేఖర్-జీవితల కుమార్తెగా ఇండస్ట్రీకి పరిచయమై తనకంటూ ప్రత్యేక గుర్తింపు సొంతం చేసుకుంటున్నారు నటి శివానీ రాజశేఖర్. తాజాగా మరో ప్రతిష్టాత్మకమైన సినిమాలో ఆమె అవకాశం సొంతం చేసుకున్నారు. దర్శకుడు కృష్ణకుమార్ రామకుమార్ తెరకెక్కించనున్న జీడీ నాయుడు బయోపిక్లో ఆర్ మాధవన్తో పాటు స్క్రీన్ షేర్ చేసుకోనున్నారు.

'రాకెట్రీ: ది నంబి ఎఫెక్ట్' తో ఇస్రో శాస్త్రవేత్త నంబి నారాయణన్ జీవితాన్ని తెరపైకి తీసుకొచ్చిన మాధవన్ ఇప్పుడు మరో బయోపిక్తో ప్రేక్షకులను పలకరించనున్నారు. 'ది ఎడిసన్ ఆఫ్ ఇండియా'గా పేరుగాంచిన జి.డి.నాయుడు బయోపిక్లో ఆయన టైటిల్ పాత్ర పోషించనున్నారు. ఆయనతో పాటు శివానీ రాజశేఖర్ స్క్రీన్ షేర్ చేసుకోనున్నారు. జూన్ నుంచి షూటింగ్లో పాల్గొననున్నారు.

జి.డి.నాయుడు పూర్తి పేరు గోపాలస్వామి దొరస్వామి నాయుడు. కోయంబత్తూర్లో వ్యవసాయ కుటుంబంలో పుట్టిన ఆయన బహుముఖ ప్రజ్ఞాశాలి. ప్రయోగాలపై ఆసక్తితో పలు రంగాల్లో ఎన్నో ఆవిష్కరణలు చేశారాయన. ముఖ్యంగా ఎలక్ట్రికల్ ఫీల్డ్లో విప్లవం సృష్టించారు. భారతదేశంలో ఎలక్ట్రిక్ మోటార్ను రూపొందించింది ఆయనే. మిరాకిల్ మ్యాన్గానూ ఆయన గుర్తింపు పొందారు. జి.డి.నాయుడు వృత్తిపరమైన జీవితంలో ఎదుర్కొన్న సవాళ్ళు, సాధించిన విజయాలతో పాటు వ్యక్తిగత జీవితాన్ని ఈ సినిమాలో చూపించనున్నారని సమాచారం.









Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,